RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 93 పేజీలు: 08 బుధవారం17 సెప్టెంబర్ 2025

## కాంగ్రెస్‌తోనే పేదలకు భూ హక్కులు

ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ ప్రభుత్వంతోనే పేదలకు భూహక్కులు సాధ్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమల గిరి ( సాగర్) మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందన్నారు.ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు.



## మహిళా భద్రతకు మరింత భరోసా

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో శాంతి భద్రతలను మరింత పటిష్ఠం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహిళా రక్షణపై మరింత దృష్టిపెట్టాలని, మహిళలకు ప్రభుత్వం ఉందన్న భరోసా కల్పించాలని పేర్కొన్నారు. దీనిపై పోలీసులకు ఒక లక్ష్యాన్ని నిర్దేశించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ హాస్టళ్లలో దాదాపు 2 లక్షల మంది పిల్లలున్నారని, వారి భద్రతకు అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో భాగంగా శాంతి భద్రతలపై జరిగిన సమీక్షలో ఆయన పలు అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. రెసిడెన్షియల్ హాస్టళ్లలో చాలా క్రైమ్ జరుగుతోందని, పిల్లల సంరక్షణ నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.






## 2 లక్షల టన్నుల యూరియా కావాలి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. రబీసీజన్ లో ప్రతి నెల రైతులకు రెండు లక్షల టన్నుల యూరియా అందించి... ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. జియో పొలిటికల్ కారణంగానే యూరియా సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యాయని కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ చెప్పారు. వీలైనంత త్వరగా తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరా చేస్తామని మంత్రి తుమ్మలతో చెప్పారు.

## పొంగులేటి ఎలా గెలుస్తాడో చూస్తా

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్ మాట్లాడుతూ.. 'అడ్డిమారి గుడ్డి దెబ్బలా గెలిచి ఇప్పుడు బిల్డప్ కొడుతున్నారు' అని పొంగులేటిని విమర్శించారు. స్థానిక పరిస్థితుల వలన ఒక్కసారిగా గెలిచిన విజయాన్ని పెద్ద విజయంగా చూపించుకోవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దామని సవాల్ విసిరారు.








## దళితవాడల్లో వెయ్యి ఆలయాలు

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రంలోని దళితవాడల్లో తొలి దశలో వెయ్యి ఆలయాలను నిర్మించాలని టీటీడీ పాలక మండలి నిర్ణయించింది. దళితవాడల్లో జరుగుతున్న మతమార్పిడులు అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఆయా ప్రాంతాలను బట్టి రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షల చొప్పున శ్రీవాణి ట్రస్టు నిధులు కేటాయిస్తామని తెలిపింది.



## వాట్సాప్ బిజినెస్ ప్లాట్‌ఫారమ్

ప్రజా గొంతుక డెస్క్ వాట్సాప్ తన బిజినెస్ ప్లాట్‌ఫారమ్‌లో కొత్త ఇన్-యాప్ కాలింగ్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులు ఒకే ట్యాప్తో యాప్‌లోనే నేరుగా పెద్ద వ్యాపారాలకు కాల్ చేయగలరు లేదా తాము అభ్యర్థించిన వ్యాపారాల నుండి కాల్స్ స్వీకరించగలరు. కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్‌తో నేరుగా మాట్లాడాల్సిన అవసరం ఉన్న సంక్లిష్ట ప్రశ్నలకు ఇది ముఖ్యంగా ఉపయోగపడుతుంది. భారతదేశంలోని అన్ని వాట్సాప్ బిజినెస్ వినియోగదారులకు అందుబాటులోకి రాబోతున్న ఈ సౌకర్యం, వాయిస్ సందేశాలు, వీడియో కాల్స్ వంటి అదనపు మద్దతు అవకాశాలను కూడా విస్తరిస్తుంది. దీని ద్వారా టెలిహెల్త్ అపాయింట్‌మెంట్‌ల వంటి కొత్త వినియోగ సందర్భాలకు మార్గం సుగమమవుతుంది.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ పురుడు పోసుకోబోతోంది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు.బుధవారం పార్టీ పేరును అధికారికంగా ప్రకటించనున్నట్లువెల్లడించారు.హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్లో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం17 సెప్టెంబర్ 2025

# అంగన్వాడీ నేతల అరెస్టులను ఖండిస్తున్నాం.

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 16:



మెదక్ జిల్లా.శివ్వంపేట లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని, రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయొద్దని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిన్న జరిగిన మంత్రుల, ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ అంగన్వాడీ టీచర్స్,వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నాయకులపై పోలీసులు దాడి చేయడాన్ని , అక్రమ అరెస్టులు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ లో ముఖ్యమంత్రి నివాసం ముందు ధర్నా చేసేందుకు వెళుతున్న అంగన్వాడీలపై పోలీసులు దాడి చేసి, పిడి గుద్దులు గుద్ది తోసేయడంతో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి సొమ్మసిల్లి పడిపోయారని, టీచర్లు హెల్పర్లు గాయపడ్డారని తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రాల్లోని ఐదేళ్ల లోపు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రీ ప్రైమరీ విద్యను అందించాలనే ప్రభుత్వ నిర్ణయంతో అంగన్వాడీ కేంద్రాలు మూతపడే ప్రమాదం ఉందని, ఆ కేంద్రాల్లో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మహిళలు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఐసిడిఎస్ అధికారులు చొరవ తీసుకొని అంగన్వాడి యూనియన్ల ప్రతినిధులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలను ఎత్తివేయాలనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్రకు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ వంత పాడటా%శీ% దుర్మార్గమని పేర్కొన్నారు. మహిళలని కూడా చూడకుండా పోలీసులను ప్రయోగించి, మహిళలైన అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను అర్ధరాత్రి అని చూడకుండా అరెస్టు చేయడం అప్రజా స్వామికమని తెలిపారు. అంగన్వాడి టీచర్ల, హెల్పర్ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే అంగన్వాడీ కేంద్రాల్లోని లబ్దిదారులు ప్రజలు ఇతర రంగాల కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ రంగం నాయకులు బి. స్వామి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రఆడపడుచులకు పెద్దన్న.

.ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:




(నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్) మర్రిగూడ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడపడుచులకు బతుకమ్మ చీరలు సర్వం సిద్ధం చేసిందని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రతినిధులు ఇప్పటికే 50 లక్షలు చీరలు తయారు చేశారని అన్నారు. అదేవిధంగా 10 లక్షల చీరలు ప్రాసెసింగ్ ఒక్క చీర తయారీకి ఎనిమిది వందల రూపాయలు ఖర్చయినట్లు నల్గొండ జిల్లా ప్రజలకు తెలిపారు.

# శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాలాధారణ.

శివంపేట. ప్రజా గొంతుకు న్యూస్, సెప్టెంబర్ 16:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,భీక్య గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సేవాలాల్ జగదాంబ గుట్ట ఆలయంలో బంజారా, లంబాడీల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత యొక్క మాలలు వేసుకోవడం జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు సూర్యం చౌహన్, గురు మహారాజులు రవి నాయక్, శ్రీనివాస్ చౌహన్, పాండు నాయక్, తిరుపతి రాథోడ్ తదితరులు కన్య మహారాజులు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క మాల మహారాష్ట్ర లో పౌరా దేవి ఆలయంలో 21 రోజుల తర్వాత తీసివేయడం జరుగుతుందని సేవాలాల్ మహారాజ్ జగదాంబ దీక్ష పరులు తెలిపారు.



# ఇష్ట రాజ్యాంగ పర్కింగ్

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 17/ కొత్తగూడెం: ఆర్టీసీ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయి. బస్టాండ్‌లోకి వెళ్లే దారిలో, ముఖ్యంగా భద్రాచలం, ఖమ్మం, మణుగూరు వైపు నుంచి వచ్చే వాహనాలకు ఈ సమస్య మరింత ఎక్కువైంది. ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు ఈ పరిస్థితితో చాలా ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన సమస్యలుబస్టాండ్ ముందు ఆటోలు రోడ్డుపైనే అడ్డంగా నిలిపి ఉంచడం, మధ్యలో ఆటోలను ఆపి టీ తాగడం వంటివి ట్రాఫిక్‌కు ప్రధాన కారణాలుగా మారాయి. అంతేకాకుండా, హోటళ్ల ముందు ద్విచక్ర వాహనాలు అడ్డదిడ్డంగా పెట్టడం వల్ల బస్సులు లోపలికి వెళ్లడానికి, బయటికి రావడానికి మార్గం లేకుండా పోతుంది. ఈ పరిస్థితి వల్ల ప్రయాణికులు బస్టాండ్‌లోకి నడుచుకుంటూ వెళ్లడానికి కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పరిష్కార మార్గాలుఈ సమస్యను పరిష్కరించడానికి పోలీసులు మరియు ఆర్టీసీ అధికారులు కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు బస్టాండ్ మూలమలుపు వద్ద ప్రత్యేకంగా పర్యవేక్షించడం అవసరం. ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలపడానికి ప్రత్యేక స్థలాలు కేటాయించడం, వాటిని అడ్డదిడ్డంగా పార్క్ చేయకుండా నిబంధనలు అమలు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బస్టాండ్‌కు వచ్చిపోయే ప్రయాణికులకు, బస్సులకు సులభమైన మార్గం లో వెళ్లటానికి పరిష్కారం చూపాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# పబ్బు శివ కుటుంబానికి అండగా నిలిచిన బత్తుల విప్లవ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో 14 వార్డులో వారం రోజుల క్రితం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ అన్న పబ్బు శివ స్వర్గాస్తులు అయినారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమర్ గౌడ్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం 20వేల రూపాయలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయసతీష్ గౌడ్ తూర్పునూరి రవి గౌడ్ చెరుకు రాజు గౌడ్ ఉడుగు నరసింహా గౌడ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినంసందర్భంగారక్తదానశిబిరం

ప్రతి రక్తదాతకు హెల్మెట్ బహుమతి బుధవారం రోజున ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా జీవన జ్యోతి సేవా సంఘం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి బ్లడ్ సెంటర్ (కావేరి హోటల్ పక్కన)లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,రక్త దానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని హెల్మెట్ ను ప్రతి ఒక్కరు ధరించాలని ఉద్దేశంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని వారి అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి విచ్చేసి రక్తదానం చేయాలని అన్నారు.రక్తదానం చేయాలనుకున్నవారు మరిన్ని వివరాలకు 9492874006,8897349872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

# మేధా స్కూల్లో ఆల్ఫాజోల తయారీ అధికారులు మొద్దు నిద్రకు నిదర్శనం

–సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం కూకట్పల్లి సెప్టెంబర్ 16 ( ప్రజా గొంతుక )




కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ మండలం ఓల్డ్ బోయిన్పల్లి లోని మేధా స్కూల్ లో నే ఆల్ఫాజోలం మత్తు పదార్థం తయారు చేయడం దానిని నిరసిస్తూ సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని ఆయన మాట్లాడుతూ.... స్కూల్లో మత్తు పదార్థాలు తయారు చేయడం అనేది చాలా బాధాకరమని విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాలలో మత్తు పదార్థాలు తయారు చేస్తూ మత్తు పదార్థాలకు నిలయంగా మారిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలను చూస్తుంటే ఈ సమాజం ఎటువైపు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధా స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని స్కూల్లో చదువుతున్న విద్యార్థులు 63 మంది ని ఆ పిల్లల తల్లిదండ్రులు ఎంచుకున్న ప్రైవేటు స్కూళ్లలో ఈ సంవత్సరం నష్టం పోకుండా చదివించే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని యాజమాన్యం దే పూర్తి బాధ్యత అని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా తేటతెల్లమతుందని అన్నారు. కమర్షియల్ పనులు జరుగుతున్న బిల్డింగ్ లో స్కూలు నడిపించుకోవాలని పర్మిషన్ ఇవ్వడం దేనికి సంకేతం అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా 63 మంది పిల్లల తల్లిదండ్రులు మనోవేదన గురువు అవడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై రెగ్యులర్గా తనిఖీలు చేయాలని పర్మిషన్ ఇచ్చే ముందు అన్ని విధాల సౌకర్యవంతమైన స్థలాల్లో మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలకు పరిమితం అవుతూ గంజాయి,రహిత డ్రగ్ రహిత రాష్ట్రంగా చేస్తామనడం కాదు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సీరియస్ గా గ్రేటర్ హైదరాబాద్ ని జల్లెడ పట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కల్తీలకి అడ్డాగా మారిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం జోష్యం చూస్తుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడి సీరియస్ గా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా కృషి చేయాలని అన్నారు. ఇలాంటి పరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్,మండల కమిటీ సభ్యులు వెంకట్ నర్సయ్య, శ్రీధర్, జగన్, వెంకట్, ధర్మారావు, రాము, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, నాగభూషన్ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం17
సెప్టెంబర్ 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మా లక్ష్యం పేషంట్ కేర్ పాత్రికేయులు సహకరించాలి.

డిప్యూటీ సీఎంఓ .మధు కుమార్. ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంగళవారం సింగరేణి ఏరియా ఆసుపత్రులలో పేషెంట్ ఆరోగ్యమే లక్ష్యంగా అందరూ పనిచేస్తున్నారని సింగరేణి ఏరియా హాస్పిటల్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధు కుమార్ అన్నారు. తమ ఆసుపత్రికి వచ్చిన పేషంట్ల కేర్ మాత్రమే తమ లక్ష్యమని, అన్ని వర్గాల వారితోపాటు పాత్రికేయులు ఈ విషయమై సహకరించాలని ఆయన కోరారు. మంగళవారం క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ కో ఆర్డినేటర్ దుస్స శివప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయులు కలిసిన సందర్భంగా ఆయన ఈ వాఖ్యలు చేశారు. తాను గతంలో ఇక్కడే చెస్ట్ ఫిజీషియన్ గా పనిచేశానని, ఈ ప్రాంతం వారితో తనకు చాలా పరిచయాలున్నాయని అన్నారు. ప్రస్తుతం ఇదే హాస్పిటల్ కి డిప్యూటీ సీఎంఓ గా తాను రావడం తనకు సంతోషాన్ని ఇస్తున్నదన్నారు. ఇది ఓ మంచి బాధ్యతగా భావిస్తున్నానన్నారు. చీటికిమాటికి రిఫర్లు చేస్తున్నారన్న అపోహను తొలగించి ఉన్నత స్థాయి వైద్యం ఇక్కడే అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తనకు ఎంతో సహకరిస్తున్నారని ఆయన అన్నారు. కాగా బెల్లంపల్లి డివైసిఎంఒగా పనిచేసి అక్కడ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రిగా తీర్చిదిద్ది రామకృష్ణాపూర్ వచ్చిన మధు కుమార్ ను క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు అభినందించారు. రామకృష్ణాపూర్ కు బదిలీపై వచ్చిన సందర్భంగా ఆయనకు మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.అధ్యక్షులు కలవల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేరుగు నారాయణ, కోశాధికారి పరికిపండ్ల రాజు, ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్, సహాయ కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డివైన్ టచ్ హాస్పిటల్ 30వ వార్షికోత్సవ వేడుకలు

ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి ప్రముఖ వైద్యులు డాక్టర్ కలకోట్ల విజయమోహన్ ప్రజా గొంతుక న్యూస్,(సెప్టెంబర్ 16)సూర్యాపేట :



ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని డివైన్ టచ్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ కలకోట్ల విజయమోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదురు సందులో డివైన్ టచ్ హాస్పిటల్ 30 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఆధునిక కాలాను గుణంగా వైద్య రంగంలో వస్తున్న మార్పులను జోడించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.వృద్ధులకు, అనాధలకు ఉచిత వైద్యం, అనాధలకు వివాహం ప్రతినెల మొదటి శుక్రవారం పట్టణంలోని స్నేహ నిలయంలో ఆదరణ క్లినిక్ ద్వారా అనాధలు, వృద్ధులు, మానసిక వికలాంగులకు ఉచితంగా ఓపి, పరీక్షలు, మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. రెండో శుక్రవారం కాసింపేట సమీపంలోని తిమ్మాపురం, మూడో శుక్రవారం కొమ్మాలలో పేద ప్రజలు, వృద్ధులకు, అనాధలకు ఉచిత వైద్య సేవలు, అదేవిధంగా పేదలకు అనాధలకు బెడ్ షీట్స్, చీరలు, ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్యునిగా సేవలందిస్తూనే సమాజానికి సేవ చేయాలనే తపనతో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలు ముగ్గురుని ఉచితంగా ఇంజనీరింగ్ చదివించినట్లు, అనాధలకు వివాహం జరిపించినట్లు తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలకు, ఐఎంఏ వారికి ధన్యవాదాలు సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలతో పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు తనకు ఎంతో సహకరించారని వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. డివైన్ టచ్ క్లినిక్ ద్వారా దీర్ఘకాలిక జబ్బులు, కీళ్లవాతం, సోరియాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు అధునాతన వైద్య సేవలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా అనాధలు, వృద్ధులు, వికలాంగులు, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలతో పాటు, తన వంతు బాధ్యతగా సహాయం చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కలకోట్ల సంధ్య మోహన్, డాక్టర్ అభిషేక్ ఆశ్రయ్, మహిమ సింధూర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మండల సాగునీటి కోసం చిన్న మూసి లిఫ్ట్

## ఇరిగేషన్ పనులు వెంటనే మొదలు పెట్టాలి

శివన్న గూడెం రిజర్వాయర్ పనుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





మునుగోడు నియోజకవర్గం లోని మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శివన్న గూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్టిబ్యూషన్ నెట్వర్కు పనులు మొదలుకాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు.శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు.తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి, నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడ రిజర్వాయర్ కు నీటిని తరలించేలా 1800 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నారు.ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే పాయింట్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్, పూర్తి సరఫరా స్థాయి) 437.375 గా నిర్ధారించగా.. అక్కడి ఇంజనీర్లు దానిని 440 ఎఫ్ ఎస్ ఎల్ గా ఉండాలని పట్టుబడుతున్నారని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎట్టి పరిస్థితుల్లో 440 ఎఫ్ ఎస్ ఎల్ కి ఒప్పుకునేది లేదని, నిర్ణయించిన 437 ఎఫ్ఎస్ఎల్ నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకువాలని అధికారులను ఆదేశించారు అవసరమైతే నేను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు. నియోజకవర్గంలోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలం ప్రజల తాగునీటితో అవసరాలతో పాటు మల్కాపురంలో తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ ఏర్పాటుచేసిన పారిశ్రామిక పార్కు కూడా తాగునీటిని అందించేలా శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే శివన్న గూడెం రిజర్వాయర్ నుండి తాగునీరు అందించడానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశారు.ఆ పనుల పురోగతిపై చర్చించారు.వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండల సాగునీటి అవసరాల కోసం వాడుకోవడానికి చిన్న మూసి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కోసం సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. చిన్న మూసి వాగు నుండి మూసి నదిలోకి వృధాగా వెళ్తున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలం లోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్లు ఫోరం సభ్యులు ఎమ్మెల్యే కి తెలపడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో మాల్ ఎస్ ఈ. శ్రీనివాసరెడ్డి, మర్రిగూడెం ఈ ఈ రాములు, చండూరు డి ఈ కాశీం లతో పాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి, సత్తిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లు పాల్గొన్నారు.



## అనుమల ప్రాజెక్టు పరిధిలో పోషణ - బి పడాయి-బి పై అంగన్వాడీటీచర్స్‌కిశిక్షణతరగతులు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్‌బీ16

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల ప్రాజెక్టు పరిధిలో హాలియ, మరియు నిడమనూరు మండలం అంగన్వాడీ టీచర్స్ కి,ఎంపిడిఓ ఆఫీస్ మీటింగు హాల్ లో సిడిపిఓ ఉదయశ్రీ మేడం అధ్యక్షతన, పోషన్ బి – పడాయి – బి,పైన తేదీ 15,16 ,17,3 రోజులు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది,ప్రతి బిడ్డకు పోషణ చదువు,బాల్యారంభ దశ, విద్య మరియు అభివృద్ధి, శిశువు ఎదగడానికి అన్ని రకాల అవకాశాలు కల్పిస్తూ, సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని,అలాగే పిల్లల యొక్క పోషణ స్థాయిని అంచనా వేసి. అందులో సం, మం,పిల్లలను గుర్తించి,వారు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రతి 15 రోజులకు ఒక సారి వారి బరువు తీసి పర్యవేక్షణ చేయాలని చెప్పడం జరిగింది, బిడ్డ శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, ఎదగడానికి,పోషణ పై మరియు ఈసీసీఇ, అలాగే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను కూడా గుర్తించి వారిపై తగిన ఫోకస్ ఎలా చేయాలో,టీచర్స్ కు శిక్షణ నిర్వహించి ప్రాక్టికల్స్ చేయించడం జరిగింది ,ఈ శిక్షణలో పాల్గొన్నవారు సూపర్వైజర్స్,కే. రమాదేవి, సైదాబేగం,సరిత, ఫరీదాబేగం, బీసీ, పవన్ , సైదులు,మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

## తెలంగాణ ప్రభుత్వము ఉపాధి మరియు శిక్షణ శాఖ

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి



కామారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐ.టి.ఐ., లలో వివిధ రకాల ట్రేడులలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లను నాలుగవ దశలో వాక్ ఇన్ అడ్మిషన్ల ద్వారా తేదీ: 15. 09. 2025 నుండి 30. 09. 2025 వరకు మధ్యాహ్నం 01:00 గంట వరకు తీసుకోబడతాయని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ బిచ్కుంద ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ శ్రీ. ప్రమోద్ కుమార్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు ఇందుకుగాను అభ్యర్థులు ఎస్. ఎస్. సి పాసై ఉండాలని ఆసక్తిగా / ఉన్న కొత్తగా చేరే అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు వారు నేరుగా హాజరు అయి సీటు పొందవచ్చు అని అన్నారు. 01, 02 మరియు 03 దశలో ఏ.టి.సి. / ఐ.టి.ఐ., లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని సీటు పొందని అభ్యర్థులు నేరుగా ప్రభుత్వ ఐ.టి.ఐ., ఏ.టీ.సీ. కి వెళ్లి నేరుగా ప్రవేశం పొందవచ్చు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు మరల ఫ్రెష్ గా అప్లికేషన్ చేసుకోనవసరం లేదని అన్నారు. అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి అన్నారు. ఒకవేళ మీకు ఇంటర్నెట్ సెంటర్స్ అందుబాటులో లేనియెడల మీయొక్క ఒరిజినల్స్ ధృపత్రాలు (ఎస్ఎస్సి మేము, క్యాస్ట్, బోనఫైడ్స్, టిసి మరియు ఫొటోస్ తీసుకొని వచ్చినచో ఐటిఐ లోనే అప్లై చేయడం జరుగుతుంది అని అన్నారు. ఆన్లైన్ దరఖాస్తులకు అధికారిక వెబ్సైట్ %ష్ట్రజూ://ఙఙఙ.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీఙ.ఱఅ% ఫోన్ నెంబర్లు 8500463363 / 9989946678 సంప్రదించగలరు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారం వరద బాధితులకు ఊరటనిస్తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్







మంగళవారం జిల్లా కలెక్టర్ గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదికలో వరద బాధితులు 67 మందికి దుప్పట్లు, బెడ్షీట్లు, చీరలు, దొవతులు, టవల్స్ తో కూడిన కిట్లను ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మరియు ఇతర ఆపద సమయంలో ఇండియన్ రేస్ కార్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వరదల ప్రభావానికి గురైన బాధితులను ఆదుకునేందుకు జిల్లాకు సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించి జిల్లాకు సుమారు 8 లక్షల రూపాయల విలువైన 400 దుస్తులు మరియు దుప్పట్ల తో కూడిన కిట్లను, దెబ్బతిన్న ఇండ్లను కప్పుకోవడానికి 100 టార్పాలిన్ కవర్లను అందజేశారని సహాయ సామాగ్రిని పంపించిన రెడ్క్రా సొసైటీ రాష్ట్ర శాఖకు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నిన్న రాజంపేట,బిక్నూర్, బిబిపేట మరియు దోమకొండ మండలాల్లో సహాయ కిట్లను అందజేశామని ఈరోజు గాంధారి, ఎస్ ఎస్ నగర్, రామారెడ్డి మరియు పల్వంచ మండలాల్లో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## కరీంనగర్ జిల్లాలో సంగీత వాయిద్య పరికరాలను అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్/రిపోర్టర్ నూక రాందాసు

అంధులైన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంగీత వాయిద్య పరికరాలను అందించారు. కరీంనగర్ జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు జిల్లా యంత్రాంగం సంగీతంలో శిక్షణ అందించారు. అంధ విద్యార్థులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలుసుకోగా, ఈ సందర్భంగా సంగీత వాయిద్య పరికరాలను అందించారు. విద్యార్థులు పాడిన పాటల సీడీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. విద్యార్థులు ముఖ్యమంత్రి ఎదుట పాట పాడి వినిపించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి , ఇతర అధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం17 సెప్టెంబర్ 2025

# మైక్రో బ్రూవరీ బీర్ల తయారీ యూనిట్స్ లైసెన్స్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదామనినిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈగల్, నార్కోటిక్ ,ఎన్ఫోర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని ఫార్మా, కెమికల్ పరిశ్రమల పేరిట డ్రగ్స్ దందాకు పాల్పడుతున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత యువజన సంఘం ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నానబాల రామకృష్ణ మాట్లాడుతూ. రాష్ట్రంలో చాప కింద నీరులా ప్రవహిస్తున్న డ్రగ్స్ దందా కోట్ల రూపాయల మాఫియాగా ఎదుగుతుంటే డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడిన ఈగల్, నార్కోటిక్ ,ఎన్ఫోర్స్మెంట్ వింగ్,ఎలైట్ యాక్షన్ గ్రూప్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వంటి సంస్థలు ఏం చేస్తున్నాయనిరాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మాధకద్రవ్యాలనునిర్మూలించాలని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో ప్రభుత్వం తక్షణమే విస్తృత తనిఖీలు చేపట్టాలని, డ్రగ్స్ తయారు చేస్తున్న, సరఫరా చేస్తున్న దుర్మార్గులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా స్టాప్ డ్రగ్స్ -స్టాప్ స్పోర్ట్స్ పేరిట సెప్టెంబర్ మాసం అంతటా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, ఇందులో భాగంగానే ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం అధికారికి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ గవర్నమెంట్ తీసుకొచ్చినటువంటి మైక్రో బ్రువరీ బీర్ షాపుల టెండర్లను వెంటనే రద్దు చేయాలని డ్రగ్స్ అంతం మనందరి బాధ్యత అంటూ ప్లకార్డులు చేతబూని నిరసన తెలియజేస్తూ అనంతరం డ్రగ్స్ ను నిర్మూలించాలని నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా హైదరాబాదులో గల చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో కోట్లు విలువ చేసే డ్రగ్స్, సంబంధిత కెమికల్స్ పట్టుబడటం సిగ్గు చేటు అని ఇది పూర్తిగా మన రాష్ట్ర నిఘా వ్యవస్థ వైఫల్యంగా బావించాలన్నారు. అలాగే బోయినపల్లి లో స్కూల్ యాజమాన్యం ఒక రూమ్ లో డ్రగ్స్ తయారు చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తూ ఉన్నది ఈ యొక్క స్కూల్స్ యాజమాన్యాలు డబ్బుల కోసం కక్కుర్తి పడుతూ ఈ విధంగా యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న స్కూల్స్ పై చట్ట పరమైన చర్యలు తీసుకున్న ఎటువంటి ఫలితం లేకుండా పోతుందని డ్రగ్స్., షహీద్ భగత్ సింగ్ సెప్టెంబర్ 28న మన దేశంలో జన్మించారని, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా, భవిష్యత్తు తరాల కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి వీరోచిత పోరాటాలు చేసి వీరమరణం పొందరన్నారు. కానీ, భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ్య ఆకాంక్షలకు అనుగుణంగా నేటి విద్యార్థులు,యువత పయనుంచడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత చెడు మార్గాలను,చెడు అలవాట్లను విడనాడాలని వారు పిలుపునిచ్చారు. అతి తక్కువ సమయంలో యువకులను లోబరచుకొని, యువతను నిర్వీర్యం చేసే డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన వ్యక్తులు, కుటుంబాలు తద్వారా సమాజమే సంక్షోభానికి గురవుతుందని, వీటిపట్లకఠినంగా వ్యవహరించి డ్రగ్స్ నిర్మూలనలో తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదేనని వారు డిమాండ్ చేశారు. చర్లపల్లిలోని వాగ్దేవి ల్యాబ్ యాజమాన్యాన్ని ప్రధాన నిందితుడు శ్రీనివాస్, విజయ్ ఓలేటి, తానాజి పట్వారీ తదితరులను కఠినంగా శిక్షించాలని తెలిపారు.రాష్ట్రంలో అనుమతి లేని కెమికల్ ,ఫార్మా ఇతర కంపెనీలపై దృష్టి పెట్టాలని అనుమతి లేని ఫ్యాక్టరీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు చేసుకోవడానికి రెంట్ లకు, లీజుకు ఇస్తున్న యజమానులు బాధ్యతను మరువకుండా ఆయా పరిశ్రమల్లో ఏమి తయారు చేస్తున్నారో ముందుగా పరిశీలించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ ను అరికట్టడంలో చొరవ చూపిస్తున్నా ఆయా శాఖల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,అటువంటి అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో మహారాష్ట్ర థానేకు చెందిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ కోసం రెండ్రోజుల క్రితం సోదాలు నిర్వహించి,మెఫెడ్రోన్ అనే డ్రగ్ ను పట్టుకున్నట్లు ప్రకటించారు.సుమారు 6 కేజీల మెఫెడ్రోన్ డ్రగ్, 35 వేల లీటర్ల రసాయనాలు, 950 కిలోల పౌడర్ పట్టుకున్నట్లు తెలిపారన్నారు. వాటి విలువ రూ.12వేల కోట్లు ఉంటుందని సంచలన ప్రకటన చేశారని. దీనిపై రాష్ట్ర నార్కోటిక్స్ బ్యూరో అధికారులు వివరణ ఇచ్చారని. అంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడలేదని, దొరికిన డ్రగ్స్ విలువ రూ.6 కోట్లు ఉంటుందని, ఈ కేసులో 13 మందిని అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్తో ముంబైకి తరలించినట్లు పేర్కొన్నారు.అయితే ఎంత మొత్తంలో దొరికిందో నిష్పక్షపాతంగా సమాజానికి తెలపాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ ఉపాధ్యక్షులు కటుకూరి సతీష్ రెడ్డి రూరల్ మండలం నాయకులు మామిండ్ల కిరణ్,పి.ఉపేందర్.సైదులు, అఖిల్ , ఫహీం,శేఖర్,మండే నవీన్,సాయి, బెజవాడ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## 17న భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణలో పాల్గొనండి

గజ్వేల్ సెప్టెంబర్ 16 (ప్రజా గొంతుక )



భద్రాచల దేవస్థానంలో సెప్టెంబర్ 17 న శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్ని (పునర్వసు) పురస్కరించుకొని ఉదయం భద్రాచల దేవస్థానం ఆధ్వర్యంలో భద్రగిరి ప్రదక్షణ ఉంటుందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భకరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు.ఈ దైవ కార్యక్రమంలో భక్తులందరు వేలాదిగా పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలన్నారు. రామనామం అజేయమైందని శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. రామ నామాన్ని మించిన నామం మరొకటి లేదన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించి తరించాలన్నారు.




## ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఓజోన్ పొర క్షీణత మానవాళికి ముప్పు అనే అంశంపై వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షత వహించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సురేష్ ప్రధాన ఉపన్యాసం చేస్తూ, ఓజోన్ పొర భూమిని హానికర అల్ట్రా వైలెట్ కిరణాల నుండి రక్షించే జీవ కవచం అని పేర్కొన్నారు. పరిశ్రమల నుండి వెలువడుతున్న క్లోరోఫ్లోరో కార్బన్లు (సి ఎఫ్ సి లు), హానికర వాయువులు ఓజోన్ పొరను క్షీణింపజేస్తున్నాయని తెలిపారు. దీని ప్రభావంగా జీవావరణం దెబ్బతిని ఆరోగ్య సమస్యలు, పర్యావరణ సంక్షోభాలు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే, పర్యావరణ హిత ఉత్పత్తులను వినియోగించడం ద్వారా మాత్రమే ఈ సమస్యను ఎదుర్కోవచ్చని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.....

## సంక్షేమ పథకాలతో పేదలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ (ప్రజా గొంతుక):

రాజేంద్రనగర్లో 276 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి %-% షాదీముబారక్ చెక్కుల పంపిణి




రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయంలో చెక్కుల పంపిణీ పేద కుటుంబాల యువతుల వివాహాలకు పథకాలు వరంగా మారుతున్నాయి 184 షాదీముబారక్, 92 కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక అండగా మారుతున్నాయని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. పేదింటి యువతుల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు గొప్ప ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. ప్రతి అర్హుడూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు.రాజేంద్రనగర్ మండల పరిధిలో 184 షాదీముబారక్, 92 కళ్యాణలక్ష్మి కలిపి మొత్తం 276 చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారుల చేతుల్లోకి అందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, తహసీల్దార్, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరిన తర్వాత తొలిసారి అచ్చంపేట పర్యటన

బైక్ ర్యాలీకి ఆహ్వానం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అమ్రాబాద్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నేడు (సెప్టెంబర్ 17) అచ్చంపేట నల్లమల్ల గడ్డపై తొలిసారి అడుగుపెడుతున్న సందర్భంగా భారీ స్థాయిలో బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అవినీతికి అడ్డుకట్ట వేసి, ప్రజల పక్షాన పోరాటం చేసి, రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్ర మోడీకి అచ్చంపేట ఎమ్మెల్యే స్థానాన్ని బహుమతిగా ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, అమ్రాబాద్ ఎలక్షన్ ఇన్చార్జి బల్మూరు జానకి, జిల్లా కార్యదర్శి వరికుప్పల అంజి, జిల్లా నాయకులు గోలి రాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామోజీ, నోముల చంద్రయ్య గౌడ్, నోముల శంకర్ గౌడ్, రాములు, రామకృష్ణ, అశోక్, బాలకృష్ణ, ప్రసాద్, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, శంకర్, డీజే రాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా అధైర్య పడవద్దు మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా చెన్నూరు మంగళవారం కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోటపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతి వంటి అంశాలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు.కార్యకర్తల ఆవేదనలను శ్రద్ధగా విన్న మంత్రి వివేక్ వెంకటస్వామి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో శక్తివంతమైన కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో జిల్లా అంధత్వ నిర్మూలన సంస్థ, నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, ఏనుగొండ (మహబూబ్ నగర్) సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి నిపుణులు డా. విజయపాల్ 35 మంది రోగులను పరీక్షించగా, వారిలో 22 మందికి కంటి శుక్లములు (క్యాటరాక్ట్) ఉన్నట్లు గుర్తించారు. వారికి ఉచిత శస్త్రచికిత్స నిమిత్తం ప్రత్యేక అంబులెన్స్ వాహనంలో ఏనుగొండ లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. శస్త్రచికిత్స అనంతరం వారిని తిరిగి అచ్చంపేటలో వదిలిపెట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆప్తాల్మిక్ అధికారి సి.హెచ్. గణేష్, ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వరంగల్ జిల్లా పలు సమావేశాలకు హాజరైన రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ్ జిల్లా అధ్యక్షులు కారెంగుల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా సమావేశం ఆర్%డ%బి గెస్ట్ హౌస్ లో సమావేశం ఏర్పాటు చేశారుఈ సమావేశంలో జిల్లా మండల యువత, మహిళ, కమిటీలను రాష్ట కమిటీ సమక్షంలో ఎన్నుకున్నారుమొదటగా నెక్కొండ మండల కె%శీ%ద్రంలోని సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహానికి పులమలవేసి ఘనంగా నివాళు లర్పించారుఅనంతరం గెస్ట్ హౌస్ లో జిల్లా సమావేశం నిర్వహించారుఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు వరంగల్ జిల్లా నాయకులకు దశ నిర్దేశం చేసి భవిష్యత్ లో కలిసి కట్టుగా గౌడ గీతా వృత్తిదారుల సమస్యలపై అధికారుల ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోయి సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘాన్ని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి ప్రణాళికలు రూపొందించుకోని ముందుకు పోవాలని సూచించారుఅనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పలు సమస్యలు గౌడ్స్ కు లిక్కర్ షాపుల్లో 25 శాతం రిజర్వేషన్ పైన చెట్టు మిదికెళ్లి పడ్డ 700 వందలకు పైగా గీతా వృత్తిదారుల కుటుంబాల ఎక్సగ్రేషియా 2 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉందని అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులుగా గెలవడానికి కొన్ని సూచనలు రాష్ట గౌరవ అధ్యక్షులు పల్స%శీ% సోమన్న గౌడ్ సూచించారుఅలాగే రాష్ట కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ మాట్లాడుతు బావిష్యత్ లో నాయకులుగా ప్రజా ప్రతినిధులు గా ఎదగటానికి సర్వాయిపాపన్నగౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్ని బహుజన కులాలను చైతన్యం చేయ గల సత్తా గౌడ సోదరుల దగ్గర ఉందని దానికి కారణం సర్వాయి పాపన్న గౌడ్ ఉదాహరణ అని అన్నారుఅలాగే రాష్ట సోషల్ మీడియా కన్వీనర్ గణపతి రాజ్ మాట్లాడుతు అందరం కలిసి కట్టుగా ముందుకు వెలుతే ప్రభుత్వం దిగి వచ్చి సమస్యలు పరిష్కారిస్తుందని అన్ని జిల్లాల్లో కమిటీలు పూర్తి చేసుకొని సంఘాన్ని పటిష్టం చేస్తున్నామని అందులో భాగంగా మీ జిల్లాలో కూడా బలోపేతం చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులకు సూచించారు అనంతరం రాష్ట కమిటీని జిల్లా అధ్యక్షులు కారెంగుల సురేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు గడ్డం శ్రీనివాస్ గౌడ్, కెక్కేర్ల నాగయ్య గౌడ్, అంబాల రాంగోపాల్ గౌడ్, కదురు సాంబయ్య గౌడ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కెక్కేర్ల రేణుక, శ్రీనివాస్ గౌడ్, తాళ్ళపెల్లి చెన్నకేశవులు గౌడ్, యలికట్టే శ్రీనివాస్ గౌడ్ ,పలువురు తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసి గౌడ సోదరులు పాల్గొన్నారు

# వృత్తి శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 17 / కొత్తగూడెం:




సింగరేణి సేవా సమితి, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో వివిధ వృత్తి శిక్షణలు పొందిన మహిళలకు ఈ నెల 18వ తేదీన రాత పరీక్ష నిర్వహించనున్నారు. టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులను పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కావాలని కోరారు.పరీక్ష కేంద్రాలు మరియు సమయ వివరాలు:సమయం: ఉదయం 09:00 గంటలకు. స్థలం: సి.ఈ.ఆర్. క్లబ్, రుద్రంపూర్. రామవరం, రుద్రంపూర్, ధన్‌బాద్, గౌతంపూర్ సేవా సెంటర్లలో శిక్షణ పొందిన అభ్యర్థులు రాత పరీక్ష ఉంటుందని మరియు ఇతర పరీక్ష కేంద్రాల వివరాలు:సత్తుపల్లి: పీవీ నరసింహారావు కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద సాయంత్రం 03:00 గంటలకు.జలగం నగర్: వెలుగు ఆఫీస్ వద్ద సాయంత్రం 04:00గంటలకు.అభ్యర్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ మరియు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని పరీక్షకు హాజరు కావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, సింగరేణి సేవ అధ్యక్షురాలు జి. మధురవాణి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు

# ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సౌకర్యాన్ని మెరుగుపరచాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిల్లో సమస్యలను పరిష్కరించాలి:పివైఎల్ గా డిమాండ్ ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం ప్రభుత్వ హాస్పిటల్స్ సూపరింటెంట్ రామకృష్ణ కి వైద్య సమస్యలపై పి వై ఎల్ జిల్లా నాయకులు వినతిపత్రం సమర్పించడం జరిగింది.అనంతరం పి.వై.ఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో నియోజకవర్గం దుమ్ముగూడెం చర్ల మండలాల్లో ఆదివాసి ప్రజలు తీవ్రమైన అనారోగ్య ఇబ్బందులకు గురవుతున్నారని సరైన మందులు లేకపోవడం వలన నిరాశ నిశృతి చెందుతున్నారని సరైన పరికరాలు లేకపోవడం వలన ఆర్థోపెటిక్ సంబంధించి స్కానింగ్ లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు.చర్ల ఏజెన్సీ ప్రాంతం అంటే రెక్కడితేనే గాని డొక్కాడని ప్రజలు ఉన్నారని వాళ్లకు లక్షల రూపాయలు వేల రూపాయలు పెట్టి కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకునే స్థాయి లేదు కావున చర్ల మండలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రినీ వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని ఎమర్జెన్సీ వార్డును ఏర్పాటు చేయాలని పి వై ఎల్ గా పాలకులను కోరుతున్నాం. చత్తీస్గడ్ ఒడిశా రాష్ట్రలకు చర్ల మండలం సరిహద్దు ప్రాంతం కావడం వలన ఆయా రాష్ట్రల గిరిజన ఆదివాసీ ప్రజలు అడవి ప్రాంతంలో జీవించి విష జ్వరాలతో ప్రాణాపాయ స్థితిలో చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి ఒస్తున్నారు కావునా ఎమర్జెన్సీ వార్డు లేని కారణంగా చర్ల నుంచి భద్రాచలం వరకు అంబులెన్స్ లో సీరియస్ ఉన్న పేషంట్లని తరలిస్తున్న క్రమంలో ప్రధాన రహదారి రోడ్లు మొత్తం నాశనం అయ్యి ఉండడం కారణం గా రెండు మూడు గంటలు ప్రయాణం చేసే లోపే మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే చర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందినీ పెంచి ఎమర్జెన్సీ వార్డును ఏర్పాటు చేయాలని కాలిగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని చెప్పి పి.వై.ఎల్ గా కోరుతున్నాం.సరైన సౌకర్యాలు నెలకొల్పాలని విష జ్వరాలు ప్రబలకుండా పరిశుద్ధం చర్యలు తీసుకోవాలని గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసీ మందులు అందించాలని వారు అన్నారు అలాగే భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్లో ఉన్న పీఎఫ్ సమస్య ఈఎస్ఐ సమస్యలను జీతాల సమస్యలను పరిష్కరించాలని కార్మికులకు యూనిఫామ్ హ్యాండ్ బ్లౌజులు మాస్కులు స్య అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ.కేశ రవి.డేగల.శంకర్ వైఎస్ రెడ్డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనార్టీలకు ఎల్లవేళలా అండగా ఉంటాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

జేపీ దర్గాలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగాఉత్సవ ర్యాలీలో స్థానికుల ఉత్సాహం, భక్తి సందడి అన్నదానంతో ముగిసిన మహోత్సవం

షాద్‌నగర్, సెప్టెంబర్ 16 (మన సాక్షి గొంతుక):

ముస్లిం మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సూర్య చంద్రుల్లా ఎల్లవేళలా అండగా ఉంటామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దర్గావాసులు, స్థానికులు ర్యాలీ నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం తదితరులు హాజరయ్యారు.తరువాత జహంగీర్ బురాన్ బాబాలకు దట్టీలతో మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ“%"మహమ్మద్ ప్రవక్త చూపించిన మార్గంలో నడిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది. ముస్లిం సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రముఖులను ఘనంగా సన్మానించగా, భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానాన్ని నిర్వహించారు.

# అద్వైత ఆసుపత్రిని స్వాధీనం చేసుకున్న అధికారులు

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ఉల్లంఘన

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 17 / కొత్తగూడెం :



క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం, 2010 నిబంధనలను పాటించడంలో విఫలమైన కారణంగా విద్యానగర్‌లోని అద్వైత ఆసుపత్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజారోగ్యం మరియు భద్రత దృష్ట్యా ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.ఆర్.ఎ. డాక్టర్ మధువరన్ నేతృత్వంలోని అధికారుల బృందం అద్వైత ఆసుపత్రిని సందర్శించి తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో, చట్టం నిర్దేశించిన కనీస ప్రమాణాలను ఆసుపత్రి పాటించడం లేదని గుర్తించారు.నిబంధనల ఉల్లంఘనలు: ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు, వైద్య ప్రమాణాలు, మరియు నిబంధనలకు అనుగుణంగా లేని కొన్ని అంశాలను అధికారులు గమనించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం, నిబంధనలను ఉల్లంఘించిన సంస్థలపై మూసివేత లేదా స్వాధీనం వంటి చర్యలు తీసుకోవచ్చు. దీనిలో భాగంగా, ఆసుపత్రి భవనాన్ని అధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఈ తనిఖీలో డీప్యూ డెమో మహమ్మద్ ఫైజ్మోహియుద్దీన్ పాల్గొన్నారు. ఇలాంటి చర్యలు రోగుల భద్రతను కాపాడటానికి మరియు వైద్య సంస్థలలో నాణ్యతను నిర్ధారించడానికి దోహదపడతాయని అధికారులు తెలిపారు.

# అర్థం లేని విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు.కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహా రెడ్డి



నర్మెట్ట, సెప్టెంబర్ 16 (ప్రజా గొంతుక ప్రతినిధి) రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని తప్పుబడుతూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు వాస్తవానికి దూరమని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని జనగాం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి మండిపడ్డారు.రాష్ట్రంలో రైతులకు యూరియా సరఫరా సజావుగా జరిగేలా ప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడి చేయడంతో, ఇప్పటికే అదనంగా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయించబడ్డాయని, రానున్న రోజుల్లో 80 వేల మెట్రిక్ టన్నులు చేరనున్నాయని ఆయన వివరించారు.బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎరువుల కోసం క్యూలలో నిలబడ్డ రోజులు ఇంకా ప్రజలు మరచిపోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అవసరాలను ముందే అంచనా వేసి, కేంద్రాన్ని ఒప్పించి సరఫరా పెంచించడం నిజమైన కృషి, కానీ వాస్తవాలను అంగీకరించలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదం” అని గంగం నర్సింహా రెడ్డి వ్యాఖ్యానించారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ఈ కీలక సమయంలో ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలు ఆపి, రైతులకు మద్దతుగా నిలబడాలని ఆయన సూచించారు.

# ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించిన సిఐ మన్మధ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



హైదరాబాదులో ఈనెల 19, 20, 21 తేదీలలో మూడు రోజులపాటు జరుగనున్న ఫోటో ఎక్స్పో పోస్టర్ ను చౌటుప్పల్ ఫోటో మరియు వీడియోగ్రాఫీ ఆధ్వర్యములో ఆవిష్కరించిన స్థానిక సిఐ మన్మధ కుమార్,సింగిల్ విండో మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,ఫోటో మరియు వీడియోగ్రాఫీ జిల్లా ఉపాధ్యక్షులు యజ్ఞమా చారి,జిల్లా సహాయ కార్యదర్శి కాటం రాజు గౌడ్.ఈ కార్యక్రమం ఓం కన్వెన్షన్ హాల్ నార్సింగి లో జరగనుంది.హైదరాబాద్ ఫోటో ఎక్స్పోలో ఫోటో,వీడియో సంబంధించిన పరికరాలు, ఫెస్టివల్,వర్క్ షాప్స్,అవార్డ్స్ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ఫోటో ఎక్స్పోలో మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీ అందించే విధంగా హైదరాబాద్ ఫోటో ఎక్స్పోలో ప్రదర్శించడం జరుగుతుంది అన్నారు. హైదరాబాద్ ఫోటో ఎక్స్పో కార్యక్రమంలో ఫోటో%ఓ% వీడియో గ్రాఫర్స్ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చిన చౌటుప్పల్ మండల ఫోటో మరియువీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు తొర్పు నూరి సాయిలు గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి,సహాయ కార్యదర్శి రోషనగారి రాఘవేందర్ గౌడ్,చింతల గణేష్,మెట్టు రామచంద్ర రెడ్డి, ఉడుగు రమేష్ గౌడ్ పగడాల శంకర్, ఎర్ర శివకుమార్, భారత మధు,జక్కు చల్మారెడ్డి,జంగారెడ్డి, పల్లెర్ల సుజిక్ . నరేష్ .తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం17 సెప్టెంబర్ 2025

# రైతాంగానికి సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలి.

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని, బ్లాక్ మార్కెట్లో యూరియా దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద సీపీఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.అనంతరం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ జూన్ లో రావలసినటువంటి యూరియాను ఈరోజు వరకు కూడా కేంద్ర ప్రభుత్వం పంపించకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ అర్థమవుతుందని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వంపై యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి ఒత్తిడి తేవడం లేదని, దీనిని బట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై రైతాంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు పడక మొదట్లో రైతులు ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత అధిక వర్షాలతోటి రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. రైతాంగం అప్పులు చేసి కాపాడుకున్న పంటలకు గోటి చుట్టు పై రోకలి పోటు లాగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులను సరఫరా చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన చెందారు. తొలకరిలో విత్తులునాటి , చెమట చుక్కలతో మొక్కలు పెంచితే, ఆ మొక్కను ఏపుగా ఎదగడానికి యూరియా అవసరం ఉంది. కానీ ఈ నాటికి యూరియా సరిపడా అందించలేక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. ఇదే అదునుగా భావించిన కొంతమంది దళారీలు యూరియాను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని, బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని ఆయన ఆరోపించారు. బ్లాక్ మార్కెట్లో యూరియా అమ్ముతున్న వారిపై నాన్బెయిలబుల్ వారంటూ జారీ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగం పై కేంద్ర ప్రభుత్వ సవతి తల్లి వైఖరి, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి రైతాంగానికి శాపంగా మారిందని ఆయన ఆవేదన చెందారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తూ, రైతాంగానికి సరిపడా యూరియాతోపాటుగా, అన్ని రకాల ఎరువులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరువులు సరఫరా చేయకుండా ఇలాగే నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తే రాబోయే రోజులలో మా పార్టీ ఆధ్వర్యంలో అన్ని రకాల ప్రజాసంఘాలను ఐక్యం చేసి ఎక్కడికక్కడ ప్రభుత్వ వ్యవస్థను స్తంభింపజేసి ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పి డిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పేర్ల నాగయ్య, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ వాసపల్లయ్య, సహాయ కార్యదర్శి చెరుకు ఎల్లయ్య,టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జయమ్మ, రేష్మ, పావని, లక్ష్మి, అంజయ్య, మోహన్,కల్పన,రేణుక,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతంగా సాయుధా పోరాట యోధుడు పణిహారం రంగచారికి ఘనంగా నివాళులు

ప్రజాగొంతుక న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్




కామారెడ్డి జిల్లా. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు. పనిహారం రంగాచారి విగ్రహాన్ని ఘన నివాళు లర్పించిన. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ వార్షికోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆమె అన్నారు 4000 మంది తమ ప్రాణాలను అర్పించారని. లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగిందని అట్లాగే కౌలు రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులుగా గుర్తించబడ్డారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని . కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వెట్టిచాకిరి రద్దు భూ సంస్కరణ చట్టాలను నిజం రాజును ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదని ఆమె అన్నారు నిజాంకు వ్యతిరేకంగా పోరాటంలో బిజెపి పాత్ర ఎలాంటి లేదని పైగా పోరాటాన్ని హిందూ ముస్లిం. మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వము చేస్తుందని ఆమె అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారసులు కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి గారిని అలాంటి వారసులు కమ్యూనిస్టులని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ గారు సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు విఎల్ నరసింహారెడ్డి గారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమన్న గారు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి . ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమణి దేవయ్య ఈశ్వర్ బాల్రాజ్. సాయ గౌడ్ హనుమాన్లు. సాయిలు రాజిరెడ్డి లక్ష్మణ్ ప్రవీణ్ రాజశేఖర్ సంపత్ రాములు. వెంకట్ గౌడ్ ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు

# హత్నూర పోలీసు స్టేషన్ ను తనిఖీ

హత్నూర పోలీసుల పనితీరు భేష్ జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్

ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 16//



వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం హత్నూర పోలీసు స్టేషన్ ను సందర్శించి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ తనిఖీ చేశారు. ముందుగా హత్నూర పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశు భ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖి చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని సూచిస్తూ, స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు, విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్ పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో యువతతో సత్:సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ లను తరుచూ చెక్ చేస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని , అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేయాలని అన్నారు. ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్స్ గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలని సూచించడం జరిగిందని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 -5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహానాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవొచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్ బాగుందని ఎస్.హెచ్.ఓ శ్రీధర్ రెడ్డి మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ వెంట పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, సిసి విజయ్ పవార్, హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి లు ఉన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధన దిశగా కృషిచేయాలి

120మంది మైనార్టీ లబ్దిదారులకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యేప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 17/ కొత్తగూడెం



: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీ వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు చర్యలు చేపట్టాలని, వారి సంక్షేమంకోసం ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేయాలనీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో 120 మంది లబ్దిదారులకు మంజూరైన కుట్టు మిషన్లను మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మహిళలు వంటింటికే పారిరిమితం కాకుండా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని, ఆర్థికాభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. ప్రభుత్వాలు తరచూ హామీలు ఇచ్చినా, మైనార్టీల అభివృద్ధి కోసం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు. మైనార్టీ పేదల కష్టాలు తగ్గించేలా చిన్న స్థాయి ఉపాధి సాధనాలు, ఆర్థిక ప్రోత్సాహం అందితేనే నిజమైన శక్తివంతమైన సమాజం నిర్మించవచ్చని తెలిపారు. మైనార్టీ సంస్థల ద్వారా పంపిణి చేస్తున్న ఈ కుట్టు మిషన్లు స్వయం ఉపాధికి పునాది వేస్తాయని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. మహిళలను, నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు, ఉపాధి పరికరాలు అందించేంకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు, తహసీల్దార్ పుల్లయ్య, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సందిగ్ధం లో స్థానిక ఎన్నికలు

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్




జగిత్యాల జిల్లాలోని పలు గ్రామాల్లో స్థానిక ఎన్నికల కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఆశావహులు గ్రామ ప్రజలకు సేవ చేయాలన్న ఆకాంక్షతో రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్న అనేక మందికి ఎన్నికల వాయిదా నిరుత్సాహాన్ని కలిగిస్తోంది ఇప్పటికే గ్రామాల్లో పర్యటనలు, సామాజిక సేవ కార్యక్రమాలు ప్రారంభించారు ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలియక వారిలో కొంత అయోమయం నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పటికి జరుగుతాయనే దానిపై నెలకొన్న సందిగ్ధత కొనసాగుతోంది. ఈ అనిశ్చితి గ్రామ పంచాయతీల పాలనపై తీవ్ర ప్రభావం చూపుతోంది ఎన్నికల కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఆశావహుల్లో నిరాశ పెరుగుతుండగా,మరో వైపు ఎన్నికలు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో పాలనా బాధ్యతలన్నీ పంచాయతీ కార్యదర్శుల పై పడుతున్నాయి. నిధుల విడుదల, పనుల మంజూరు, ఇతర పరిపాలన సంబంధిత నిర్ణయాలు తీసుకోవడంలో వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇది వారిపై మానసిక ఒత్తిడిని పెంచుతోంది. “సర్పంచ్, వార్డు సభ్యులు లేక పోవడంతో గ్రామస్థుల నుంచి వచ్చే అన్ని సమస్యలకు మాకే జవాబు చెప్పాల్సి వస్తోంది. ఎన్నికలు జరిగితే పాలనాపరంగా మాకు కొంత ఉపశమనం లభిస్తుందని అని పంచాయతీ కార్యదర్శిలు తమా అభిప్రాయాన్ని పంచుకున్నారు ఎన్నికలు పెడితే తమ తల భారం తగ్గుతుందనే ఆలోచనలో పంచాయతీ కార్యదర్శులు అన్నారు.ఎన్నికైన ప్రజాప్రతి నిధులు ఉంటే, ప్రజల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులు, అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో వారికి సహాయం లభిస్తుంది. ప్రస్తుతం ఆ భారం మొత్తం తమపైనే పడుతోందని వారు భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ సమస్యకు పరిష్కారం లభించాలంటే, ప్రభుత్వం త్వరలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుని, ఎన్నికల తేదీలను ప్రకటించాలని ప్రజా ప్రతినిధులు ప్రజలు, వివిధ వర్గాల నుంచి డిమాండ్లు పెరుగుతున్నాయి.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో.16 మంది. పి. ఏ.సి.ఎస్.చైర్మన్లు తొలగింపు.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా మంగళవారం 16 మంది పిఎసిఎస్ చైర్మన్ లను తొలగిస్తూ ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది మంచిర్యాల జిల్లాలో 11 మందిని చెన్నూరు కోటపల్లి భీమిని జెండా వెంకటాపూర్ నెల్కి వెంకటాపూర్ పడుతన్పల్లి గూడెం ఇటిక్యాల జైపూర్ మందమారి నెన్నెలా గ్రామాలలోని వారిని అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ఐదుగురిని తొలగించినారని సమాచారం అధికారులు అన్ని కోణాలలో విచారించి కొన్నిచోట్ల యూరియా వ్యవసాయ పరికరాల పంపిణీలో అక్రమాలకు పాల్పడ్డట్టు అధికారుల విచారణలో తేలింది అని సమాచారం ఇలా పది రకాల లోపాలను గుర్తించిన అధికారులు పై అధికారులకు నివేదిక పంపడంతో వేటు వేశారు ఆయా సంఘాలకు పర్సన్ ఇన్చార్జులను కూడా నిర్ణయించినట్టు సమాచారం

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# హత్నూర పోలీసు స్టేషన్ ను తనిఖీ

పోలీసుల పనితీరు భేష్ జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ .

ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 16//



వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం హత్నూర పోలీసు స్టేషన్ ను సందర్శించి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ తనిఖీ చేశారు. ముందుగా హత్నూర పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖి చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని సూచిస్తూ, స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు, విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్ పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో యువతతో సత్:సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ లను తరుచూ చెక్ చేస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని , అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేయాలని అన్నారు. ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్స్ గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలని సూచించడం జరిగిందని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 -5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవొచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్ బాగుందని ఎస్.హెచ్.ఓ శ్రీధర్ రెడ్డి మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ వెంట పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, సిసి విజయ్ పవార్, హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి లు ఉన్నారు.

# అనారోగ్య సమస్యలతో బావిలోకి దూకి వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా, మందమర్రి మంగళవారం దీపక్ నగర్లో విషాదం చోటుచేసుకుంది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పిట్టల లక్ష్మి (65) అనే గృహిణి బావిలో పడి మృతి చెందారు. జీవితంపై విరక్తితోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన వివరాలు మృతురాలి భర్త పిట్టల లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం, ఈరోజు, సెప్టెంబర్ 16, 2025న తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో ఆయన నిద్రలేచి చూడగా తన భార్య లక్ష్మి మంచం మీద లేరు. చుట్టుపక్కల వెతకగా, ఇంటికి సమీపంలో ఉన్న బావిలో ఆమె మృతదేహం కనిపించింది. ఈ హఠాత్ పరిణామంతో తీవ్ర ఆందోళనకు గురైన లక్ష్మయ్య వెంటనే తన కుమారులకు మరియు పోలీసులకు సమాచారం అందించారు.మృతురాలి చిన్న కుమారుడు పిట్టల రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో, తమ తల్లి లక్ష్మి గత ఒక సంవత్సర కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఆమె డయాలసిస్ పేషెంట్ అని, అలాగే బీపీ మరియు షుగర్ వంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ తల్లికి నలుగురు కొడుకులు ఉండగా, పెద్ద కొడుకు గతంలో కిడ్నీ సమస్యతో చనిపోయాడని కూడా వివరించారు. ఈ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, కొడుకు మరణంతో మనస్థాపానికి గురైన తమ తల్లి ఈ విధంగా ఆత్మహత్యకు పాల్పడిందని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. మృతురాలి మరణంపై చిన్న కొడుకు పిట్టల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





మంచిర్యాల జిల్లా మందమర్రి ఏఐటియుసి యూనియన్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు జెండా ఆవిష్కరణ చేశారు, సాయిధ పోరాట అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాధుని సుదర్శన్ , సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ మండల కేంద్రాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తూ సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను సెమినార్లు సదస్సులు సమావేశాలు నిర్వహించి నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాటు చేయాలి , సెప్టెంబర్ 17 ముగింపు సభ హైదరాబాద్, రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుంది ఈ ముగింపు సభకు పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలి తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబులకు వ్యతిరేకంగా జమీందారు జాగీర్ధాలు దేశముఖ్ భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిందే ఈ పోరాటం, పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణించడం జరిగినది భువనగిరిలో జరిగిన. ఆంధ్ర మహాసభ ద్వారా తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపు ఇచ్చి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మగ్దూం మొహియుద్దీన్ లు గేరిల్లా దళాలను ఏర్పాటు చేసి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ది ఈ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలను వదిలారు పోరాట ఉద్యమస్ఫూర్తిగానే హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో సెప్టెంబర్ 17న విలీనం చేసి నిజాం నవాబులు వెళ్లిపోవడం జరిగినది భారత దేశ స్వాతంత్రం రావడం జరిగింది కానీ ఈనాడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి హిందూ ముస్లిం మధ్య జరిగినటువంటి పోరాటమని వక్రీకరిస్తూ చెప్పడం జరుగుతుంది. స్వాతంత్రం కొరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం కొరకు ఏనాడు బిజెపి గానీ ఆర్ఎస్ఎస్ గాని పోరాటంలో పాల్గొనలేదు ఆ చరిత్ర వారికి తెలియదు ఆనాడు హైదరాబాద్ సంస్థానంతో పాటు మహారాష్ట్ర కర్ణాటక ఉండేది ఈనాడు ఆ రాష్ట్రాలు తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది. ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాలలో చేర్పించి నేటి సమాజానికి తెలిసే విధంగా చేయాలి ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు, సిపిఐ నాయకులు బండారి రాజేశం, జెట్టి మల్లయ్య, బియ్యాల పద్మ, ఏఐటియుసి నాయకులు సిహెచ్ పి శర్మ,మర్రి కుమారస్వామి, జి సుదర్శన్ రెడ్డి, సి.వి రమణ, ఈ రాజేశ్వరరావు, మస్క భూమయ్య, ఎం వెంకటేశ్వర్లు, ఎండి రసూలు, జక్కన బోయిన సమేందర్, తాళ్లపల్లి వీరన్న, గజ్జల గోపాల్, పిట్టల రవి, గడ్డం సంతు, జి గోవర్ధన్, జంజీరాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఫిజియోథెరపిస్ట్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా నూతన కన్వీనర్ గా డాక్టర్ సాదు రోహిత్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 16 :



వరంగల్ జిల్లా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పరకాలలోని సుశ్రుత హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్ సాదు రోహిత్ ను నియమించినట్లు " తెలంగాణ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరఫిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పూర్ణచంద్రావు అధికారికంగా ప్రకటించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దక్షిణ జోన్ సిఇసి లీడర్ డాక్టర్ అంజని కుమార్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ డాక్టర్ అజయ్ కుమార్ హాజరై డాక్టర్ రోహిత్ ను శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు, విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన డాక్టర్లకు, సహచరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికైన నూతన కమిటీ డాక్టర్లు రందీర్ మడిశెట్టి, తాటికొండ మౌనిక, సామ్రాట్, రామకృష్ణ , భాస్కర్ , ప్రకాష్ , శివదేవ్ ,నగేష్ బాబు, రాకేష్ మేకల, గంప శ్రీనాథ్, వెంకటేశ్వరరావు, హరీష్, వెంకన్న, ప్రవళిక,ఇమ్మడి మౌనిక, కిరణ్, శేఖర్ వంశీధర్, ఉమాశంకర్ వాసిర్ నిఖిల, మధు గౌడ్, సాయికుమార్, బాలక్రిష్ణ, ప్రీతి, కళ్యాణ్, షాజియా పాల్గొన్నారు.

# వికాసిత్ భారత్ అంశంపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో సేవా పక్షం -2025 కార్యశాల (15 రోజులు)చౌటుప్పల మున్సిపాలిటీలో గల పిబి గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సేవా పక్వార్డు మున్సిపల్ కన్వీనర్ ఆలె చిరంజీవి సేవా పక్షం - 2025 సంబంధించిన కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేయడం జరిగింది మొదటగా భారత ప్రధానమంత్రి జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు ఆత్మ నిర్భార్ భారత్ వికసిత్ భారత్ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది నమో,యువ మోర్చా ఆధ్వర్యంలో 2-3 కి//మీ మారథాన్ నిర్వహించాలి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ దివ్యాంగులకు సన్మానం దివ్యాంగులకు ఉపకరణల పంపిణీ కార్యక్రమాలు చేయాలని చెప్పడం జరిగింది అసెంబ్లీ కన్వీనర్ దూడల్ బిక్షం గౌడ్ ప్రతి బూత్ స్థాయిలో మొక్కలు నాటడం దీన్ దయాల్ జీ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో నివాళులర్పించడం కార్యక్రమం చెయ్యాలని పిలుపునిచ్చారుఅదేవిధంగా మున్సిపల్ మున్సిపల్ కేంద్రంలో స్వచ్ఛభారత్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో చిత్రలేఖనం నిర్వహించాలి అని అన్నారు యొక్క కార్యక్రమంలో ముత్యాల భూపాల్ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు చినుకుని మల్లేశం యాదవ్ దిండు భాస్కర్ఊడుగు వెంకటేశం గౌడ్ కాసుల వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య బత్తుల జనార్ధన్ చికూరి ప్రభాకర్ బుద్ద సురేష్ తోకల సాయి వరగంటి భాను ప్రకాష్ గౌడ్ ఎల్లంకి పాండు రమాకాంత్ జి. వేణు శివప్రసాద్ పల్లె వెంకట్ రెడ్డి శేఖర్ రెడ్డి అంజిరెడ్డి మల్లేశం రాజశేఖర్ రమేష్ చెన్నబోయిన శివప్రసాద్ కంచర్ల వెంకట్రెడ్డి అమృతం దశరథ నేదునూరి గణేష్ జట్ట ముత్యాలు జగన్ భూత్ అధ్యక్షులు బొల్లముని శ్రీశైలం సిలివేరు సురేష్ కద్తాలా శ్రీనివాస్ దామోదర్ రెడ్డి కనకాచారి తదితరులు పాల్గొన్నారు



# నేడు కలెక్టరేట్లో ఘనంగా ప్రజాపాలన

దినోత్సవానికి సర్వం సిద్ధం. ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 16)

ఉదయం 10 గంటలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పతాకావిష్కరణజికలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాల దినోత్సవం ఏర్పాట్లను మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారని పోలీస్ గౌరవ వందనం,పతాకావిష్కరణ గావించి ముఖ్యఅతిథి సందేశం ఉంటుందన్నారు. పోలీస్, రెవిన్యూ, సమన్వయంతో ఎటువంటి లోటు పాట్లు తలెత్తకుండా పగడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం17 సెప్టెంబర్ 2025

# సేవలాల్ సేన ఆవిర్భవ శతాబ్ది జెండాఆవిష్కరణకార్యక్రమం

జోగులాంబ గద్వాల జిల్లా సెప్టెంబర్ 16( ప్రజా గొంతుక ):



లంబాడి బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన.. ఆనాడు సంత్ శ్రీ తపస్వి రామారావు మహారాజ్ గారి చేతుల మీదుగా ఆవిర్భ వించి యుద్ధానికి సిద్ధం కండి అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదిం చినటువంటి మహనీయుడు స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి గిరిజన ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై క్రమలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుంది ఈ దశబ్ద కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధనకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి ఓటు చైతన్యం రాజకీయ చైతన్యం పరచడంలో అలసట లేకుండా ముందడుగుకు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం జరిగిందిఅందులో భాగంగా సేవాలాల్ సేన ఆవిర్భా దశాబ్ది జండా ఆవిష్కరణ కార్యక్రమాలు నేడు గద్వాల జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు మూడవత్ రవి నాయక్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు నెనావత్ రవి నాయక్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర ఇంచార్జి మూడవత్ కృష్ణ నాయక్ అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ గ హాజరయ్యారు.ప్రతిరోజు దశాబ్ది ఉత్సవ ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమా లు చేసి జాతి ఐక్యతను చాటి చెప్పడమే సేవాలాల్ సేన ప్రధాన కర్తవ్యం స్వతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు కావస్తు న్నాప్పటికీ అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదుకావున ఈ దశాబ్ద కాలంగా చేసినటువంటి పోరాటాల ఫలితం రేపటి రూపానికి మరో మార్గ దర్శకంగా ఉండాలని ఈ రాష్ట్రంలో ఉన్న బడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పురించాలనే సంకల్పంతో ముందుకు కదులుతున్నాం ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నుంచావత్ నర్సింలు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేఖనాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతలవత్ రవి నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడవ ధాన్య నాయక్ రాష్ట్ర కార్యదర్శి నెనావత్ నరేంద్రనాయక్ రాష్ట్ర కార్యదర్శి మూడవత్ రూపుల నాయక్ గద్వాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ నరసింహ నాయక్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ అధికార ప్రతినిధి విరేష్ నాయక్ మీడియా ఇన్చార్జ్ హనుమనాయక్ కోశాధికారి సురేష్ నాయక్ జిల్లా సాధు సంత్ అమ్రేష్ నాయక్ పూజారి మోతిలాల్ పూజారి సోమ్లా నాయక్ భాస్కర్ నాయక్ రాములు నాయక్ భీముడు నాయక్ శంకర్ నాయక్ శ్రీను నాయక్ గ్రామ ప్రజలు యువకులు అభిమానులు కమిటీ కార్యకర్తలు బంజర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కృష్ణా కాలనీ సమస్యల పరిష్కారం

## కోరిన సామాజిక కార్యకర్త గాజంగి వీరన్న

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు కృష్ణా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సామాజిక కార్యకర్త, కాలనీ నివాసి గాజంగి వీరన్న జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, వాహనదారులు, కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కనకయ్య మేస్త్రి ఇంటి ముందు డ్రైనేజీ మీదగల కల్వర్టు దెబ్బతిన్న కారణంగా మురుగు నీరు రోడ్డుపైకి చేరి కాలనీ ప్రజలకు సమస్యగా మారిందన్నారు. వర్షాకాలం కావడంతో కాలుష్యం పెరిగి, విషజ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించారు. కాలనీలో వాహనదారులు తరచూ పడిపోవడం, ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డుకు ఒక్క వైపే డ్రైనేజీ ఉండటమే సమస్యకు కారణమని, కనకయ్య మేస్త్రి ఇంటి నుండి రెండు వైపులా కొత్త డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. అలాగే కాలనీలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని డిమాండ్ చేశారు. అంతేకాక 2021 అక్టోబర్‌లో మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ప్రారంభమైనప్పటికీ, నల్ల బిల్లు మాత్రం 2019 నుండి కట్టాలని డిమాండ్ చేయడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరినట్లు వీరన్న తెలిపారు.

# శివమహాదేవ దేవాలయం నూతన ట్రస్టు కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



లింగోజిగూడేం లోని శివ మహా దేవ దేవాలయం నూతన ట్రస్టు కమిటీ ప్రమాణ స్వీకారం చౌటుప్పల్ పురపాలక పరిధిలో లింగోజిగూడెం శ్రీ శ్రీ శ్రీ శివ మహాదేవ దేవాలయ చైర్మన్ గా బండమీది ఎల్లయ్య మరియు ధర్మకర్తలు బోసి అన్నపూర్ణ, బాతరాజు యాదయ్య, మందొరి నరేష్, చెరుకు సాయిబాబా,ఎక్స్ అఫీషియ మెంబర్ దొంతర బోని నరసింహైని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నిఖిల్ ఆందోల్ మైసమ్మ దేవాలయం జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి ప్రమాణ స్వీకార దేవాలయ ఆవరణలో చేపించరు.తదుపరి ధర్మకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంనికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బి.ఎన్.రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మోగదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ బండిమీద మల్లేష, మాజీ సర్పంచ్ ఊదర నరసింహ,ఎర్రగోనీ లింగస్వామి , కళ్లెం దయాకర్ రెడ్డి, తోర్పునురి శ్రీకాంత్ గౌడ్ , బండమీద వెంకటేష్,ఎర్రగోనీ లింగస్వామి , మందోరి సురేష్, ఊదర నరసింహ, ఉదరి బుచ్చయ్య , పర్నే ధర్మారెడ్డి,ఎర్రగోనీ నవీన్ ,వలందస్ సతీష్, తీగల రాజు, బండారి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు సంజీవని ఆవుల యాదయ్య

డబిల్ గుడా గ్రామంలో.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని డబిల్ గూడా గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర దయాకర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం అలవాల రాజు అల్వాల బాలరాజు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య మాట్లాడుతూ... పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైయస్సార్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది అదే వైద్య సేవలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ చికిత్స కు అయ్యే ఖర్చులను 10 లక్షల కు పెంచిందని అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్న మధ్య పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంగా మారింది అని ఆవుల యాదయ్య తెలియజేశారు.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న ఆదేశాల మేరకు ఆరోగ్యం బాగు చేసుకున్నందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు బంగారం అమ్ముకోవడం తనకా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేలార్ ఆవేదన వ్యక్తం చేస్తారు ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులు ఆరోగ్యాలకు కొంత ఉపశమనమని కలిగిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర దయాకర్ మరియు మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బుర్ర జనార్దన్ కిషన్ బుగ్గని యాదయ్య కర్ణం జంగయ్య ఆవుల రాఘవేందర్ మండల రవీందర్ మాణిక్యము కూడా గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డేమోని దావీదు మరియు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది



# లబ్ధిదారుల పేరు..అక్రమదారుల జోరు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:16:: మద్దూరు న్యూస్::

మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామ చివారులో వాగు పరివాహక ప్రాంతాల్లో, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇసుకను తరలించుకుపోతున్నారు. గ్రామాల్లో ఒక్కో ట్రాక్టర్ సుమారు 6వేల రూపాయలకు పైగానే ధర పలుకుతుండటంతో, కొందరు రాజకీయ నాయకుల అండదండలతో దర్జాగా వ్యాపారం కొనసాగుతుందనీ, దీంతో ఈ అక్రమ ఇసుక వ్యాపారం మూడు పూవులు, ఆరు కాయాలుగా సాగుతుందని ఆరోపణలు గ్రామంలో బలంగా వినిపిస్తున్నాయి. ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లతో రాత్రి, పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుపుతున్నారని, గాగిళ్ళాపుర్ గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయం పై గ్రామస్తులు, గండు శంకర్ బాబు మాట్లాడుతు, మంగళవారం మిట్ట మధ్యాహ్నం గాగిళ్ళాపుర్ గ్రామానికి చెందిన పొన్నబోయిన అరవింద్ అనే వ్యక్తి గ్రామ శివారులో ఉన్న వాగు పరివాహక ప్రాంతం నుండి, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, లబ్దిదారుల పేరుతో, అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడని, ఆ ట్రాక్టర్ ను అడ్డుకోగ, ఇది ఇందిరమ్మ ఇండ్లకు అంటూ, నాకు అనుమతి ఉందంటూ, ప్రశ్నించిన వారిని అదరగొడుతు బెదరకొట్టాడన్నారు, అలా చెయ్యడంతో స్థానికులు సంబంధిత మద్దూరు మండల తహశీల్దార్ కి ఫోన్ ద్వారా జరిగిన విషయం తెలియజేయగా, వెంటనే వారు స్పందించి ఆర్.ఐ రమేష్, జి.పి.ఓ రవి మరియు మద్దూరు పోలీస్ కానిస్టేబుల్ అనిల్ సంఘటన స్థలానికి చేరుకుని విచారించారని, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని, వారు మద్దూరు పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలియజేశారు.



# -అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం పై సెమినార్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా గుంతక): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎస్. డి.రాజు ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని కెమిస్ట్రీ జూనియర్ లెక్చరర్ ఫెరోజు వారి చేత సెమినార్ నిర్వహించి విద్యార్థులకు ఓజోన్ పొర పై అవగాహన కల్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఫిరోజ్ మాట్లాడుతూ 1987 సెప్టెంబర్ 16న జరిగిన మాంట్రి యాల్ ప్రోటోకాల్లో భాగంగా ఓజోన్ పొర తరుగుదల కు కారణమయ్యే క్లోరో ఫ్లోరోకార్బన్ ల మోతాదును తగ్గించేందు కు ప్రపంచ దేశాలు చేసుకున్న ఒప్పం దంను గుర్తు చేశారు. ఓజోన్ పొర ఏ విధంగా హానికర అతినీలలోహిత కిరణాల నుంచి మానవాళిని ఏ విధంగా కాపాడుతున్నదో వివరించారు. క్లోరో ఫ్లోర్ కార్బన్ ల విడుదలకు కారణమైన మానవాళి చర్యలను వివరించారు. సైన్స్ నుండి ప్రపంచ చర్య వరకు అనే నేప థ్యంతో ఈ ప్రస్తుత సంవత్సరం ఓజోన్ పొర పరిరక్షక దినోత్సవం జరుపుకుం టున్నామని తెలిపారు.ఇట్టి కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డి రాజు మరియు లెక్చరర్స్ శ్రీదేవి,నేనెవతు లాలు, ఆయే షా,రాఘవేంద్ర,జయరాజ్,మహేష్,సుప్రజ,భరత్,నాన్ టీచింగ్ సిబ్బంది మోహన్,నర్సింలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కలిసి నడుద్దాం... రండి కేఎల్ఆర్ పిలుపు

జపానీయుల 100 ఏళ్ల ఆరోగ్య రహస్యం ఇదే.సుఖసంతోషాలకు డబ్బు కాదు – ఆర్యోగం కావాలి: కిచ్చెన్న
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ కార్యాలయంలో.... కెఎల్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకుల 2 కి. మీ. నడక.ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు వూరికే అనలేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉదయం నడక, వ్యాయామంతో వందేళ్ల ఆయుషును సొంత చేసుకోవచ్చని లక్ష్మారెడ్డి తెలిపారు.తుక్కుగూడ కార్యాలయానికి వచ్చిన నాయకులను చూసి మెయిన్ గేట్ వద్దే కారు దిగారు. అందరం కలిసి నడుద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ వేగంగా నడకను ప్రారంభించారు కేఎల్ఆర్. అందరూ కార్లు పక్కన పెట్టి ఆఫీసు వరకు 2.కి.మీ వరకు అడుగులు వేశారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... మనం తిన్న ఆహారం త్వరగా జీర్ణమవటం, మన ఒంట్లో క్యాలరీల కొవ్వును కరిగించుకోవాలంటే ఉదయం – సాయంత్రం వ్యాయామం లేదా నడక ముఖ్యమన్నారు.జపానీయులు 100 ఏళ్లకు పైగా బతకడానికి కారణం ఆహారం, ఆరోగ్యం, వ్యాయామం అన్నారు. పని ఒత్తిడి, ఉరుకుల పరుగుల ప్రస్తుత జీవితంలో.. చిన్నారులు సైతం ఒబెసిటీతో బాధపడటం, అనారోగ్యాలకు గురికాకుండా ఉండాలంటే వయస్సుతో సంబంధం లేకుండా ఎక్స్ ర్ సైజులు, వామప్స్ తప్పకుండా ఒక గంట పాటు చేసి... పోషకాహారం తీసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మత్తుకు ఎవరూ బానిస కాకూడదు యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పెద్ద ఎత్తున యువతతో మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం స్థానిక ఎం.బి గార్డెన్స్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాదకద్రవ్యాల నివారణ చర్యలను మరియు మత్తుకు బానిస కాకూడదని యువతకు సూచనలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వామ్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మత్తుకు ఎవరూ బానిస కావద్దని యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలని యువతకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే నినాదంతో మత్తును ప్రారదోలడానికి గట్టి సంకల్పంతో పని చేస్తున్నారని అన్నారు. యువత ముఖ్యంగా వారి తల్లిదండ్రులకు గౌరవం కల్పిస్తూ సమాజంలో గొప్ప పేరును సంపాదించాలని తెలిపారు. యువత పెడదారులు పట్టకుండా సమాజంలో ఆదర్శవంతంగా ఉండాలని ఎవరికివారు తమకు మాకెందుకులే అని అనుకోకుండా మాదకద్రవ్యాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అలాగే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలందరికీ వివరించారు. మత్తు అనే పదం అంటేనే భయపడే విధంగా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, పెద్దపల్లి డిసీపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, మానసిక వైద్య నిపుణులు వరష్, సిఐలు ప్రవీణ్, అనిల్, ఎస్సైలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, టి.ఎన్.జి.వో అధ్యక్షులు బొంకూరి శంకర్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.







# మానవత్వం చాటిన హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్స్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



నారాయణపురం వాస్తవ్యులైన మగదాల యాదయ్య అనారోగ్యంతో చనిపోవడంతో అతని దశదినకర్మకు గతం లో నారాయణపురం పోలీస్ స్టేషన్లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ యాకూబ్. కానిస్టేబులు సుమన్ ,సత్యనారాయణ ,జయ రాములు ,వడ్డేపల్లి రమేష్ రాచకొండ గోవర్ధన్ ,కరంటోతు పాండు లు కలిసి దశదిన కర్మ రోజున ఏర్పాటు చేసే భోజనాలకు తమ వంతు సహాయంగా కొంత వంట సామాన్లు అందించటం జరిగిందని మగదాల యాదయ్య కుటుంబ సభ్యులు తెలిపారు.ఆపదలో మాకు సహాయం చేసిన పోలీసులకు కృత్ఞతలు తెలిపారు .




# ప్రాథమిక పాఠశాలకు విద్యా వాలంటీర్లను నియమించిన...

జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజా గొంతు):

జోగులాంబ గద్వాల జిల్లా గుర్రంగడ్డ గ్రామ దివిసీమ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుని పదోన్నతి వల్ల ఏర్పడిన ఖాళీపై గ్రామస్తులు, విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు 24 గంటల్లో మండల విద్యాశాఖ ద్వారా ఇద్దరు విద్యా వాలంటీర్లు నియమించరూ .మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా సెక్టోరల్ అధికారి హంపయ్య, సి ఆర్ పి సమీతితో సమావేశంలో భవిష్యత్తులో ఖాళీలు భర్తీ చేయనున్నట్టు హామీ ఇచ్చారు.

# మృత్యురాలు కుటుంబాని పరామర్శించిన బిజెపి పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/సెప్టెంబర్ 16:



కొల్లాపూర్ నియోజక వర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ ఎల్లేని సుధాకరావు. నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి. బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య. చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య చిన్నంబావి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ చిన్నంబావి మండల పరిధిలోని చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో చిన్నదగడ గ్రామంలో బిజెపి కార్యకర్త భగవంతు గారి తల్లి బిచ్చమ్మ గత వారం రోజుల కిందట మరణించిన సంగతి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఈ విషయము తెలుసుకొని కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు కు తెలియజేసిన వెంటనే ఆ గ్రామానికి వచ్చి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబం బిజెపి పార్టీకి ఎనలేని కృషి చేసి అన్నారు. కుటుంబంలోనీ మహిళా మోర్చా సభ్యురాలు రాధమ్మ గారు పార్టీకి అందించిన సేవలను మెచ్చుకొని బిజెపి పార్టీ కి ఇలాంటి వ్యక్తులు కావాలనీ, పార్టీకి పనిచేసే వారికి ఎప్పుడైనా గుర్తింపు ఉంటుందని అన్నారు. ఎల్ల వేళలా బిజెపి పార్టీ వారికి వారి కుటుంబానికి అండగా ఉంటుందని ఆర్థిక సాయం అందించిన కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చిన్నదగడ వెంకటస్వామి, డి. వెంకటయ్య, మీనిగా బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక న్యూస్

జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ఐ ఎం ఏ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడకూడదని, అలా జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని, ఒకరికి ఒకరు సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్లు జూనియర్లకు ప్రోత్సాహం, మార్గనిర్దేశం చేయాలని కానీ భయపెట్టరాదని సూచించారు. ర్యాగింగ్ చేయడం ఒక పెద్ద నేరమని, అది బాధిత విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ర్యాగింగ్ చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు, భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు జగిత్యాల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కాలేజీ నుండి బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు తప్పవని విద్యార్థులకు వివరించారు.ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే ఎలాంటి భయం లేకుండా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ లు ఏర్పాటు చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విద్యార్థులను ప్రశ్నలు అడిగి ర్యాగింగ్ వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పరీక్షించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ రాజ్ గోపాల్,అధ్యాపకులు, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.






# చొప్పదండి నియోజకవర్గం లోని

ఆర్నకొండ నుండి మల్యాల వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ ప్రజా గొంతుక / మల్యాల సెప్టెంబర్ 16

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం..అభివృద్ధికి మారుపేరు బీజేపీ.. గాజుల మల్లేశం మల్యాల మండల అధ్యక్షులుమల్యాల:అభివృద్ధికి మారుపేరు బీజేపీ ప్రభుత్వం అని చొప్పదండి నియోజకవర్గం లోని ఆర్నకొండ నుండి మల్యాల వరకు రామడుగు,గంగాధర, మల్యాల మండలాలను కలిపే సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు గౌరవ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారు 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ మల్యాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు.ఈసందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం గాజుల మల్లేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వల్లనే నేడు గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కేవలం ఒక్క మల్యాల మండలంలోనే కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి ప్రతి గ్రామగ్రామాన సిసి రోడ్లు వేసి అభివృద్ధి అంటే ఏంటో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చూపిస్తున్నారని అన్నారు. జగిత్యాల చొప్పదండి నియోజకవర్గాలను కలిపే ఈరోడ్డు వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరమే కాకుండా ప్రయాణ సమయం ఆదా అవుతుందని ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపిటిసి సంఘని రవి. రాచర్ల రమేష్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. జనగామ రాములు. అవుదుర్తి రమ. కందుల వినోద్. నీలం రవి. అక్క ఆనందం. బండారి రాజ్ కుమార్. గడ్డం నడిపి మల్లేశం .గడ్డం చిన్న మల్లేశం. సంఘ శంకర్. పులి అనిల్. చందు. తాటిపాముల అంజన్న. గాండ్ల మల్లేశం. జిల్లాల రమేష్. గడ్డం గౌతం. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం17 సెప్టెంబర్ 2025

# దొర ఏందిరో..నీ దొరతనం ఏందిరో..కమ్యూనిస్టు భావం

నిజాం రాచరిక పాలన రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతరంగు పుయ్యవద్దు......సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు సభ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కందుకూరు మండలం టంకరి రామ్ రెడ్డి గార్డెన్ లో వార్షికోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు అధ్యక్షతగా కందుకూరు మండల కార్యదర్శి కొమ్ము గళ్ళ రాజు నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువు లాంటి దోపిడీ దారులకు కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. మాతృభాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు దిక్కర స్వరం లిబాంచన్ దొర కాల్మొక్త అన్న వ్యక్తి మనిషి దొర ఏందీ రో నీ దొరతనం ఏందిరో అంటూ బంధువులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమిది. హైదరాబాద్ సంస్థానం రాజు ముస్లిం అయినప్పటికీ జమీందారులు జాగీర్ దారులు, భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాముకు మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం మహిళలను వస్త్రాలుగా లేకుండా ఊరేగింపులుగా చేయడం, బతుకమ్మలు ఆడించడం,మానభంగాలు చేయడం వంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందారులు జాగీర్దారులు, దేశముకులలో హిందువులు ఉన్నారు. ముస్లింలు ఉన్నారు. ఇదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లింల జీవితాలలో ఎటువంటి మార్పు లేదు తెలంగాణ భూస్వామ్యం ముస్లింలు కేవలం 2000 కుటుంబాలే కాగా పేద ముస్లింలు లక్షలాదిమంది ఉన్నారు. ఇందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండేవారు. ఈరోజు ఈ పోరాటం తోటి ఎలాంటి సంబంధం లేని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని మత ఉన్మాదంగా మతోన్మాదంగా హిందూ ముస్లిం చరిత్రగా చరిత్రను వక్రీకరిస్తున్నారు. ఇదే బిజెపి ఆర్ఎస్ఎస్ ఈనాడు స్వతంత్ర ఉద్యమంలో కూడా పాల్గొనలేదు, తెలంగాణ సాయుధ పోరాటం లో ఆర్ఎస్ఎస్ ఊసే లేదు దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాలని ప్రజలు నిరంతరం చైతన్యవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోపార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ దత్తు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య మహేశ్వర%శీ% మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్, సభలో ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి బ్రహ్మచారి, రవి, అంజి, శివ రాకేష్ రమేష్ సుగుణమ్మ దేవమ్మ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు కొమగల రాజు సిపిఐ కందుకూరు మండల కార్యదర్శి

# పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్పోర్ట్స్, డ్రెస్సెస్ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిధానపురం పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సెస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దాతలు అందజేశారు. ఈ కార్యక్రమానికి నిదానపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు శ్రీ వైవీ పున్నారెడ్డి అమరవారవాది నరసింహారెడ్డి శ్రీ వట్టివేళ్ల సురేందర్ రెడ్డి హాజరైనారు. దాతలు నరసింహారెడ్డి కుమారులు శ్రీ అన్వేష్ రెడ్డి 10 వేల రూపాయలు మరియు మిగిలిన మొత్తము 20,000 రూపాయలు వరకు పూర్వ విద్యార్థి సంఘం తరఫున ఇవ్వడమే కాక ముందు ముందు కూడా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాఠశాల లో గత సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా తెలుగు హిందీ ఆంగ్లము,గణితము, సామాన్య శాస్త్రంలో సాధించినందుకు గాను సంబంధిత ఉపాధ్యాయులను మరియు హెడ్ మాస్టర్ శ్రీ కొండపల్లి నారాయణదాసుని ఘనంగా సన్మానించారు. అనంతరం దాతలను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. మనం గ్రామాలలో చేసే ప్రతి పని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తారని, ప్రతి పని ఆన్ లైన్ లో నమోదవుతున్నందున ఎటువంటి అవకతవకలకు, నిర్లక్ష్యానికి పాల్పడ్డానికి ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ పాలన అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని, ప్రతి రిపోర్ట్ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కార సందర్భంగా క్షేత్రస్థాయి నివేదికలు తప్పనిసరిగా నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత మాత్రమే రాయాలని ఫోన్ ద్వారా సమాచారం సేకరించి రిపోర్టు అందించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పని చేయాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారి వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని, నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, నూతన గ్రామ పరిపాలన అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజా గొంతుక సెప్టెంబర్ 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండలంలోని పూసుగూడెం రైతు వేదికలో యూరియా సరఫరాను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి వి బాబురావు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం తోపాటు అదనంగా పూసుగూడెం,జగన్నాధపురం మరియు పొగళ్లపల్లి రైతు వేదికలలో యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.రైతులు ఆధార్ మరియు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ కాపీని వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేసి యూరియా కూపన్లు పొందాలని తెలియజేసినారు.అధిక యూరియా వాడడం వలన భూమి,నీరు మరియు వాయు కాలుష్యం అవుతుందని కావున రైతులు పంటలకు సిఫారసు మేర యూరియా వాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏడిఏ జి లాల్ చంద్,మండల వ్యవసాయ అధికారి బి అరుణ్ బాబు,పూసుగూడెం ఏఈఓ డి రజనికాంత్,పిఏసిఎస్ సభ్యులు మురళి,నాగేంద్ర మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# నేడు “ స్వస్థ నారీ, సశక్త కుటుంబం”

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్



దేశ వ్యాప్తంగా ప్రారంభం అయ్యో కార్యక్రమం కోసం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ఈ రోజు సంబంధిత జిల్లా అధికారుల సమన్వయ సమావేశం జరిగింది.. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.చంద్రశేఖర్ , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ , జిల్లా విద్యా శాఖాధికారి రాజు , జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సతీష్ , జిల్లా పంచాయతీ అధికారి , జిల్లా యువజన సంక్షేమ శాఖాధికారి వెంకటేష్ , ఐ.ఎం.ఏ. అధ్యక్ష2 కార్యదర్శులు , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు...స్వస్థ నారీ, సశక్త కుటుంబం కార్యక్రమంలో “స్వస్థ నారీ, సశక్త కుటుంబం” (%వాఝర్ష్ర చీఝతీఱ, ూఝంష్ఝన్ష్ర ూఝతీఱఋఝతీ%) అనే కార్యక్రమానికి సంబంధించిన సూచనలు.. ఈ కార్యక్రమం ముఖ్యంగా మహిళల ఆరోగ్యం మరియు కుటుంబ శక్తీకరణపై దృష్టి పెట్టుతుందిలి స్వస్థ నారీ, సశక్త కుటుంబం %-% కార్యక్రమ నోట్లు (%ఎవశ్రీబస్త్రబ చీశేవం)%ఉద్దేశ్యం (%వాఎఱవష్ఱజవ):%మహిళల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరచడం ద్వారా కుటుంబాలను బలోపేతం చేయడంలి ప్రధాన లక్ష్యాలు:1. మహిళా ఆరోగ్యం పై అవగాహన కల్పించడంలి పోషకాహార అవసరాలులి వ్యాధుల నివారణలి గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలులి మెనోపాజ్ సమయంలో జాగ్రత్తలు2. మానసిక ఆరోగ్యం పై దృష్టిలి ఒత్తిడి నిర్వహణలి ఆత్మవిశ్వాసం పెంపొందించటంలి కుటుంబ సహకారం పొందే మార్గాలు3. కుటుంబానికి మహిళల పాత్రను గుర్తించడంలి ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సహించడంలి పిల్లల పోషణలో పాత్రలి కుటుంబ ఆర్థిక, సామాజిక స్థితిగతులపై ప్రభావం లికార్యక్రమంలో తీసుకునే అంశాలు:లి ఆరోగ్య శిబిరాలులి బోధన కార్యక్రమాలు (ఆరోగ్యంపై, పోషణపై)లి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలులి రక్తపరీక్షలు, బీపీ, షుగర్ లాంటి పరీక్షలులి మానసిక ఆరోగ్యంపై ప్రభుత్వ పథకాలపై అవగాహన (మాతృశక్తి యోజన, అంగన్‌వాడీ సేవలు, మొదలైనవి) ప్రభావిత వర్గాలు (%ఝతీస్త్రవ్ +తీశీబజూం):%లి గర్భిణీలులి పిల్లలను కడిగిన తల్లులులి యువతులు (%ఏవవఝస్త్రవ స్త్రఱతీశ్రీం - ఖఅవఎఝ% అవగాహన, పోషణ)లి వృద్ధ మహిళలు లిపథకానికి లభించే లాభాలు:లి మహిళా ఆరోగ్యంలో మెరుగుదలలి తల్లిదండ్రుల అవగాహన పెరగడంలి కుటుంబ స్థాయిలో ఆరోగ్యకరమైన మార్పులులి సమాజంలో మహిళల స్థితి బలపడడం. లిసంక్షిప్తంగా:లి “స్వస్థ నారీ” అంటే ఆరోగ్యవంతమైన మహిళ. ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే, ఆమె కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ద్వారా మొత్తం సమాజానికే ప్రయోజనం కలుగుతుంది.లి ఇవి స్కూల్స్, కాలేజీలు, మహిళా సంఘాలు లేదా ప్రభుత్వ కార్యక్రమాలలో ఉపన్యాసం, ప్రెజెంటేషన్ లేదా రిపోర్ట్ రూపంలో ఉపయోగించవచ్చు....



## గంగపుత్రులు జీవనోపాధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుంది మాజీ మంత్రి

బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల చెరువు ఘాట్లను దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగల సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిబి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ : %-%బతుకమ్మ, బోనాల పండుగలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దని గుర్తుచేశారు.ఒకప్పుడు చెరువులు మురికి కుప్పాలుగా ఉండేవి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ, ఎస్ ఎన్ డి పి నాలాల్ నిర్మించి, పూడికతీతల ద్వారా చెరువులు అతి సుందరంగా తీర్చిదిద్దబడ్డాయని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి కోసం ప్రభుత్వం చెరువుల్లో చేపలు విడిచేవారని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లుగా ఒక్క చెరువులో కూడా చేపలు విడలేదని మండిపడ్డారు.గంగపుత్రులు, ముదిరాజుల జీవనోపాధి పట్ల ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు.విజన్ ఉన్న నాయకుడైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ %-% బోనాల పండుగల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేవారని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అంగన్వాడి టీచర్లకి పోశన్ బి పడాయి బి శిక్షణ తరగతులు

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ డెబోరా.-పోషన్ బి పడాయి బి పై అవగాహన కలిగిన సూపర్వైజర్లచే శిక్షణ.( ప్రజా గొంతుక. వర్ధన్నపేట)






సెప్టెంబర్ 16. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోషన్ బి పడాయి బి 3రోజుల శిక్షణ తరగతులలో భాగంగా సిడిపిఓ డేబోరా ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి మొదటి రోజుని ఎంపీడీవో కార్యాలయం నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ, పోషన్ బి పడాయి బి కార్యక్రమంలో 3బ్యాచ్ ల వైజులలో వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం, వర్ధన్నపేట రైతు వేదిక, పర్వతగిరి ఎంపీడీవో కార్యాలయంలలో మూడు సెషన్స్ గా విభజించి ఒక్కో సెషన్ కి 100మందికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు 1 నుండి 3 సంవత్సరాలు కలిగిన పిల్లలకి ఆట పాటలతో గ్రూపుల వైజ్ గా విభజించి విద్యని బోధించడం ద్వారా ఎలా ఆకర్షితులను చేయాలో ఇలా చేయడం ద్వారా వారికి కలిగే లాభాలని ప్రొజెక్టర్ ద్వారా వీడియో రూపకంగా అవగాహన కల్పించారు. సోమవారం రోజున మూడు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా సంగెం,పెర్కవేడు, ధర్మారం, శాంపేట, గీసుగొండ సెక్టార్లలో గల 100మంది అంగన్వాడి టీచర్లకి శిక్షణ పోషన్ బి పడాయి బి పై పూర్తిగా అవగాహన నైపుణ్యం కలిగిన సూపర్వైజర్లు తరగతులు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో టీచర్లకి భోజన సదుపాయం సైతం కల్పిస్తున్నట్టు సిడిపిఓ డెబోరా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డెబోరా, సూపర్వైజర్లు చంద్రకళ, విజయలక్ష్మి,లలిత, మాధవిలత, స్వరూప రాణి, ఈశ్వరి, మాధవి, బీసీ అనిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# “మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు సెక్యూరిటీగా విధులు”

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 16 ప్రతినిధి గాజుల ప్రభాకర్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల ఫలితంగా ఇప్పటివరకు ట్రాఫిక్ సిగ్నల్‌ల వద్ద భిక్షాటన చేసిన వారికి ట్రాఫిక్ నియంత్రణలో అవకాశాలు కల్పించగా, ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌లో 20 మందిని సెక్యూరిటీ గార్డులుగా నియమించడం చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచిందన్నారు.మంగళవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఛాంబర్లో 20 మంది ట్రాన్స్‌జెండర్‌లకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ వార్డులుగా నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300%-%400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ..ట్రాన్స్జెండర్ల అభ్యున్నతికి , మీరు ఆత్మగౌరంతో జీవించాలని సీఎం గారి సంకల్పమని మంత్రి అడ్లూరి తెలిపారు“మీరు సమాజంలో గౌరవంగా బ్రతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించాం. కష్టపడి పనిచేస్తే మీకే కాకుండా, ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా తలెత్తే భవిష్యత్తు ఏర్పడుతుంది. మీరు ఈ సమాజానికి ఏమాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలి” అని మంత్రి ఉద్బోధించారు.ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి స్పష్టం చేశారు.మహిళా, శిశు సంక్షేమ, ఎస్సీ డెవలప్‌మెంట్ విభాగం సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీమతి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ“ఇప్పటి వరకు ట్రాన్స్‌జెండర్‌లను తక్కువ చేసి చూశారు. ఇప్పుడు అదే సమాజం అంగీకరించే పరిస్థితి ఏర్పడుతోంది. ఒక చిన్న అడుగుతో గొప్ప మార్పు సాధ్యం అవుతుంది. మీరు నిజాయితీగా పనిచేస్తే గుర్తింపు మీకే వస్తుంది” అని పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటికే ఆసుపత్రుల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ గదులు, మైత్రి క్లినిక్‌ల ద్వారా మానసిక సహాయం, గుర్తింపు కార్డులు, స్కిల్ డెవలప్‌మెంట్, బ్యాంకు లింకేజీ లేకుండా ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు ట్రాన్స్‌జెండర్ల సేవలకు ఆసక్తి చూపుతున్నాయని, ఈ నియామకాలు ప్రైవేట్, పబ్లిక్ రంగాలపై ప్రభావం చూపి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు దోహదపడతాయని అన్నారు.“బాధితులు” అన్న ముద్ర నుండి “భాగస్వాములు” అనే గౌరవప్రదమైన స్థాయికి తీసుకెళ్తున్నాయి ఈ నియామకాలు. ఇది ఉద్యోగం మాత్రమే కాదు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, సమాజంలో నిలబెట్టే జీవితం వైపు తీసుకెళ్లే విప్లవాత్మక అడుగు అని ఒక ట్రాన్స్‌జెండర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ శైలజ, ఎస్ఐఎస్ ఇండియా లిమిటెడ్ నిర్వాహకులు గిరిజష్ పాండే, ట్రాన్స్‌జెండర్లకు యూనిఫామ్‌లను స్పాన్సర్ చేసిన దీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ ఫౌండర్ ముకుంద మాల, మౌంట్ ఫాంట్ సోషల్ ఇన్‌స్టిట్యూషన్ డైరెక్టర్ వర్గీస్ తెక్కనాథ్, ట్రాన్స్ వెల్ఫేర్ ఫౌండర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని లక్కారం ఆదర్శ కళాశాల లో ఫ్రెషర్స్ డే బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ మోడర్న దుస్తులలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. జూనియర్లు సీనియర్లు తేడా లేకుండా అందరూ కలిసి చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా పలువురు యువతీ యువకులు ర్యాంపు పై వాక్ చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ శివ స్వరూప రాణి మొదటి సంవత్సర విద్యార్థులు వెల్కమ్ పార్టీ ఇవ్వడంజరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలికి అత్యున్నత స్థానాలకు వెళ్లాలని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. అలాగేవైస్ ప్రిన్సిపాల్ సరస్వతిమాట్లాడుతూ విద్యార్థులు యొక్క గమ్యస్థానాలను ఏవిధంగా సాధించాలి అని విద్యార్థులకు వివరించారు.అలాగే ప్రోగ్రాం ఇన్చార్జి సరస్వతిమాట్లాడుతూ కొత్తగా చేరిన విద్యార్థి కళాశాలలో ఎలాప్రవర్తించాలి,ఎలా మెలగాలి అధ్యాపకులను గౌరవించాలన్నారు. ప్రిన్సిపాల్ కె శివ స్వరూపారాణి బి ప్రభాకర్ కే సరస్వతి ఏ ప్రకాష్ బాలరాజు వెంకట్రమణ వెంకటేశ్వర్లు జంతిలాల్ జాన్ మానస స్వప్న మురళీమోహన్ అద్యాపకులు,సిబ్బంది,విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ , డిపిఓ వీరబు చ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం డిసిపి అడిషనల్ సత్యనారాయణని సన్మానించిన చాకలి యాదయ్య

మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో.. డివి సత్యనారాయణ అడిషనల్ డిసిపి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య



# మండల పింఛనర్ల సంఘం అధ్యక్షులు గా మొహమ్మద్ హఫీజ్

ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 16)

పాపన్న పేట మండల పించనర్ల సంఘం అధ్యక్షులుగా ఎండీ.హఫీజ్, ప్రధాన కార్యదర్శిగా ఏ. సుధాకర్, ఫైనాన్స్ సెక్రటరీ గా టప్ప రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా వామన్ రావు,ఉపాధ్యక్షులుగా. నర్సారెడ్డి, సరోజన, జాయింట్ సెక్రటరీ గా డి.కృష్ణ మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా తిమ్మయ్యగారి లక్ష్మి,పబ్లిసిటీ కార్య దర్శిగా పి. మహిపాల్ ఎన్ని కయ్యారు.



# బంగారు పథకం సాధించిన బొమ్మకంటి పూజ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సోమవారం రోజున నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని బొమ్మకంటి పూజ (బీ .కామ్ కంప్యూటర్) డిగ్రీ స్థాయిలో బంగారు పథకం సాధించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయానికై విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం17 సెప్టెంబర్ 2025

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందవా

90 సంవత్సరాల వృద్ధురాలి జీవితం పనిచేయలేని కొడుకు సేవలోనే ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్





సామాజిక ఉద్యమకారుడు హుజూర్ నగర్ అభివృద్ధి కొరకు ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేసి చివరకు టౌన్ హాల్ పక్కన చిన్న గుడిసెలో జీవితం గడుపుతున్న నిజమైన లబ్ధిదారునికి నేటి వరకు వికలాంగుల సర్టిఫికెట్ కూడా మంజూరు చేయలేక పోయిన ప్రభుత్వాల పనితీరు చూస్తుంటే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందని ద్రాక్షాల తయారయ్యాయనడంలో ఎలాంటి నిస్సందేహం లేదు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో టౌన్ హాల్ ప్రక్కన నివసించే బరిగెల చంద్రశేఖర్ మాదిగ నియోజకవర్గంలో రెవిన్యూ డివిజన్ కొరకు, మాదిగల అభివృద్ధి కొరకు ఎన్నో మార్లు సామాజిక ఉద్యమాలు చేశారు, రోడ్లు భవనాలు ప్రభుత్వ కార్యాలయాలు కావాలని 1994 నుండి ఎన్నో ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాడు. ఎంత గుర్తింపు ఉన్న అరుదైన వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో హుజూర్నగర్ పట్టణంలోని టౌన్ హాల్ ప్రక్కన నాలుగు రేకులేసుకుని జీవితం గడుపుతున్నాడు 90 సంవత్సరాల వయసులో కూడా అన్ని తానై తల్లి వృద్ధాప్యంను కూడా లెక్కచేయకుండా తన కుమారుడు కోసం ఇంకా శేష జీవితాన్ని పనిచేయలేని స్థితిలో కూడా తన వయసును కూడా లెక్కచేయకుండా బ్రతుకు జీవితాన్ని ముందుకు సాగిస్తుంది. పనిచేయలేని స్థితిలో ఇద్దరు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న కళ్ళకు గత పదేళ్ల గా కన్నీళ్లే మిగిలాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బరిగెల చంద్రశేఖర్ మాదిగకు ఉండడానికి ఇందిరమ్మ ఇల్లు, వికలాంగుల సర్టిఫికెట్, పెన్షన్, బతకడానికి భరోసా ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# “ఇందిరమ్మ ఇళ్లపై అవాస్తవ ప్రచారం సరిగా లేదు

ఫరూక్ నగర్ కాంగ్రెస్ నేత చల్లా శ్రీకాంత్ రెడ్డి”మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలకు ఫరూక్ నగర్ కాంగ్రెస్ నేతల కౌంటర్

షాద్ నగర్. సెప్టెంబర్ 16(ప్రజా గొంతుక)



మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఫరూక్ నగర్ మండలం కందివనం గ్రామ పర్యటనలో “ఇందిరమ్మ ఇళ్లను అభాగ్యులు, వికలాంగులకు ఇవ్వలేకపోయాం” అని చేసిన వ్యాఖ్యలను ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో కందివనం గ్రామంలో ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వికలాంగులు, పేదలకు కట్టించి పంపారో ఎమ్మెల్సీ గారే చెప్పాలన్నారు. గ్రామంలోని కొన్ని వికలాంగుల ఫ్యామిలీలకు 300 చదరపు గజాలలో స్వయంగా నిర్మించిన ఇళ్లు ఉన్నాయని, ఎల్3 లిస్టులో ఇప్పటికే వారి ఇళ్ల రికార్డులు ఉన్నాయని, వాస్తవాలను తెలుసుకోకుండా అవాస్తవ ప్రచారం చేయడం సరిగా లేదని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.తెలంగాణ ప్రజా పాలనలో అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి విడతల వారీగా ఇళ్లు కట్టే లక్ష్యం ప్రధానంగా ఉద్దేశంగా ఉందని, ఫరూక్ నగర్ మండలంలో 921 ఇళ్లు మంజూరు అయ్యాయని, 700 ఇళ్ల గ్రౌండింగ్ పూర్తయినట్లు, 504 ఇళ్ల బేస్మెంట్ లెవల్ వరకు బిల్లులు చెల్లించబడినట్లు, 100 ఇళ్ల రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తయినట్లు, ఇంకా కొత్తగా 200 ఇళ్ల ప్రపోజల్ పంపబడిందని ఆయన వివరించారు.తెలంగాణ ప్రభుత్వం షాద్ నగర్ నియోజకవర్గానికి మొత్తం 3,500 ఇళ్ల మంజూరును చేసింది. ప్రతి సంవత్సరం విడతల వారీగా 3,500 ఇళ్లను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలు సందర్భాల్లో తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లు దక్కేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.చల్లా శ్రీకాంత్ రెడ్డి అన్నారు, “ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం యజ్ఞంలా సాగుతున్నప్పుడు, వాస్తవాలను తెలుసుకోకుండా ప్రభుత్వంపై నిందలు వేయడం మానుకోవాలి. లేకపోతే ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి తగిన పాఠం నేర్పుతారు.”



# విద్యుత్ షాక్ తో పాడిగేదె మృతి

ప్రజా గొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్16)

ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తెగి పాడిగేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మంగన్న రవి మంగళవారం ఎప్పటిలాగే తన గేదెలను మేత కోసం తీసుకెళ్లాడు. పశువులు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు 11కేవీ విద్యుత్ తీగ తెగి పడి గేదెపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదం వల్ల రూ.70 వేల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తమని ఆదుకోవాలని రైతు రవి అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండ..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16( ప్రజా గొంతుక):

సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన..జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయం నందు సిఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... పంపిణీ చేయడం జరిగింది..నియోజకవర్గంలోని పలు మండలంలోని గ్రామాలకు చెందిన కురువ హరిత తెలుగొనిపల్లి 21000/-, పి. శరణమ్మ మైల్లగడ్డ - 21500/- చిన్నయ్య వెంకటాపురం 44000/, ఆంజనేయులు భీంపురం 42000- పి. ఆంజనేయులు రాలంపాడ్ 48000/- రూపాయల చెక్కులను సరితమ్మ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండలాలు,గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

# చిన్నారులను బడిలో చేర్పించిన అధికారులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 ( ప్రజా గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం నందిని గ్రామంలో డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి. పొలాల వద్దకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య పైన అవగాహన కల్పించడం జరిగింది. విద్యతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అంటూ..విద్యకు పేదరికం అడ్డు రాకూడదు , ప్రభుత్వం మీలాంటి వారి కోసమే ఉచిత విద్యను ప్రవేశపెట్టిందని తల్లిదండ్రులకి అవగాహన కల్పించి. తిరిగి స్కూల్లో జాయిన్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ నందిని జిహెచ్ఎంసి విజయ్ భాస్కర్,చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పద్మ, నవీన్, పాఠశాల బృందం, వీరేశ్, నాగరాజు,సిఆర్పి శివరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కందుకూర్ నూతన పిఏసిఎస్
## చైర్మన్ ని సన్మానించిన సిహెచ్ యాదయ్య

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 16:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఆదేశాల మేరకు.. కందుకూర్ మండల లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ సత్తినేని వెంకటరామిరెడ్డిని చల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య.. యొక్క కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 16 ప్రజా సంక్షేమ గొంతుక న్యూస్

గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనటువంటి చెక్కులను తాజా మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్. తాజా మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది చెక్కులు మంజూరు చేపించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చీర్ర గంగాధర్.మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బైరం రవీందర్.సాన రవీందర్.డాక్టర్ లక్ష్మణ్.శ్రీరాముల హరీష్.ఇప్ప రమేష్.మచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# కృష్ణా కాలనీ 27వ వార్డు సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన సామాజిక కార్యకర్త గాజంగి వీరన్న

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

జమ్మికుంట పట్టణం లోని కృష్ణా కాలనీ 27వ వార్డులో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ని సామాజిక కార్యకర్త గాజంగి వీరన్న మంగళవారం కలవడం జరిగింది. వార్డ్‌లో ప్రధానంగా ఎదురవుతున్న రోడ్డు, డ్రైనేజీ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కనకయ్య మేస్త్రీ ఇంటి ముందు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలియజేశారు.పాత డ్రైనేజీ పూర్తిగా నాశనం కావడంతో, కనకయ్య మేస్త్రీ ఇంటి నుండి గాజంగి వీరన్న ఇంటివరకు ఇరువైపుల రెండు కొత్త డ్రైనేజీలను నిర్మించాలని అభ్యర్థించారు.అలాగే, మిషన్ భగీరథ నీటి కనెక్షన్‌ను 2021లో కలిపినప్పటికీ, 2019 నుంచే నల్లబిల్లులు వసూలు చేస్తున్నారని కమిషనర్‌కు విన్నవించారు.ఈ సమావేశంలో కాలనీ వాసులు కురిమిండ్ల కనకయ్య మేస్త్రీ, మూల హరీష్, చందనాల జయరాములు, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.వార్డ్ ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు హుజూర్నగర్‌లో ఉత్తమ ఉపాధ్యాయులఘనసన్మానం





ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి శాలువాలు, పూలదండలు, మెమెంటోలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ భూక్య నాయక్ మాట్లాడుతూ... “రేపటి భావి తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. డిజిటలైజేషన్ యుగంలో విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా మలచడం ఉపాధ్యాయుల కర్తవ్యం. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది” అని పేర్కొన్నారు. అలాగే అవార్డు గ్రహీతలు సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంపీడీవో లావణ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, పెనుగొండ శ్రీనివాస్, గెజిటెడ్ హెచ్ఎంలు నలబోలు శ్రీనివాస్ రెడ్డి, దాడి నర్సిరెడ్డి, జహర్ అలం, మఠంపల్లి ఎంఈఓ వెంకటాచారి, రిటైర్డ్ హెచ్ఎంలు అంకతి అప్పయ్య, వేముల శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, అత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేయుచున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 16 సెప్టెంబర్ 2025. చెన్నారావుపేట మండలంలో,ఉదయం 11.30 గంటలకు లింగాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.మధ్యాహ్నం 12.30 గంటలకు ఉప్పరపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం.మధ్యాహ్నం 1.00 గంటలకు కోనాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం.మధ్యాహ్నం 1.30 గంటలకు అక్కల్ చెడ గ్రామంలో సీసీ రోడ్డు%ఢ%సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన.మధ్యాహ్నం 3.00 గంటలకు బోజేరువు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.మధ్యాహ్నం 3.30 గంటలకు లింగగిరి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.సాయంత్రం 4.00 గంటలకు అమీనాబాద్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం....పై కార్యక్రమానికి పాత్రికేయ మిత్రులు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి.మీ సిద్దన రమేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుచెన్నారావుపేట మండలం



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# తెలంగాణ రైతాంగ పోరాటానికి వారసులమని చెప్పుకునే వారికి భూములు పంచే దమ్ముందా.

"సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ". (ప్రజాగొంతుక. రిపోర్టర్. బాలకృష్ణ) సెప్టెంబర్:16:: దూల్మిట్ట న్యూస్::








సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, బైరాన్ పల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం నాడు బైరాన్ పల్లి బురుజు వద్ద, సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభ విజయవంతంగా జరిగింది. ఇట్టి సభకు ముఖ్య అతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి "జాన్ వెస్లీ" హాజరయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారానికై అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తామని, చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించాలి అంటూ బైరాన్ పల్లిని ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా "జాన్ వెస్లీ" మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, దున్నేవానికే భూమి కావాలని, కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా నాయకత్వంలో వీరోచిత పోరాటం చేసి, భూస్వాముల నుండి 10 లక్షల ఎకరాల భూములు గుంజుకుని, భూమిలేని నిరుపేదలకు వెట్టి చాకిరికి గురవుతున్న ప్రజలకు పోరాడి పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని బిజెపి వాళ్ళు మేము వారసులం అని చెప్పుకోవడం వారికి సిగ్గుచేటన్నారు, తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని, వాటిని పేదలకు పంచే దమ్ముందా అని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. తెలంగాణలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం పాలనకు వ్యతిరేకంగా రజాకార్లు, భూస్వాములు, దేశముకులకు వ్యతిరేకంగా ప్రజలకు అండగా ప్రాణాలను త్యాగం చేసి కమ్యూనిస్టులు పోరాడారని వెట్టి చాకిరిని మట్టుపెట్టారని ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించారని, అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి కుల మతాలకు అతీతంగా సమానభావంతో నడిపిన గొప్ప వర్గ పోరాటం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. బైరాన్ పల్లి చరిత్ర వీరోచితమైన పోరాటాల చరిత్రని ఒకే రోజు 96 మందిని బురుజు వద్ద, కూటిగల్ గ్రామంలో 22 మందిని ఒకే రోజు రజాకార్లు గ్రామాల మీద దాడి చేసి కాల్చి చంపారని ఊచకోత కోశారని, అయినా ప్రాణాలకు తెగించి ప్రజలకు అండగా నిలబడి ఎర్రజెండా పట్టుకుని పోరాటం చేశారని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో ప్రాణాలర్పించిన త్యాగాల చరిత్ర ఉందన్నారు. ఈ పోరాటం కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఐక్యం చేసిందని, కానీ బి.జె.పి ఆర్.ఎస్.ఎస్ ఈ పోరాటాన్ని వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని దొంగ నాటకాలు ఆడుతున్నారని, ఇలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలకు ఈ పోరాటంతో ఏమిటి సంబంధమని, ఈ పోరాటంలో వారి పాత్ర ఏమిటని, ఏలా ఎర్రజెండా నాయకత్వంలో సాగిన పోరాటాన్ని వక్రీకరిస్తారని చరిత్ర చెరిపేస్తే చెదిరిపోదని ఇలాంటి వారికి పోరాటాల ద్వారానే బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులమైన కమ్యూనిస్టులుగా నాటి నుంచి నేటి వరకు అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడుతుంది కేవలం ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. బైరాన్ పల్లి అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో పేదలకు భూములు పంచాలని, పోరాటం సాగుతుందని ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్మికులు, రైతులు, కూలీలు వృత్తిదారులు, మహిళలు, గిరిజనులు, మైనార్టీలు, విద్యార్థి యువజనుల అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయడం లేదని మహిళలకు 2500 రూపాయలు, పెన్షన్లు పెంచుతామని, పేదలకు భూములు పంచుతామని, అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, చాలా హామీలు ఇచ్చారని ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బైరాన్ పల్లి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అర్హులైన పోరాటయోధులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బైరాన్ పల్లి గ్రామంలో అర్హులుగా ఉండి లిస్టులో పేర్లు ఇచ్చినా కూడా ప్రభుత్వం పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని అమరుల ఆశయాలు నెరవేర్చే విధంగా తెలంగాణలో ప్రజారాజ్యం స్థాపించే వరకు అలుపెరగని ఉద్యమాలు చేస్తామని, అమరుల ఆశయాలను సాధిస్తామని, అందుకు ప్రజలు పోరాటాలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుత రవీందర్, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అత్తిని శారద, జాలిగపు శిరీష, అమ్ముల బాల నరసయ్య, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి ఎండి షఫీ, మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, బైరాన్ పల్లి గ్రామ నాయకులు భూషణ పోయిన రాజు, సంపత్, కుమారస్వామి, నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్కర్స్ సమ్మెకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక సెప్టెంబర్ 16 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



దమ్మపేట:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలివేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని,పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని,పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని,కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని అనేక మార్లు స్థానిక ఎమ్మెల్యే నుంచి మంత్రుల వరకు వెళ్లి కోరినా స్పందించకపోవడంతో సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న పార్కలగండి,అంకంపాలెం, పెద్దగొల్లగూడెం,చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలల వద్ద సమ్మెలు చేస్తున్న డైలివేస్ వర్కర్స్ కు పార్కలగండి ఆశ్రమ పాఠశాల హాస్టల్ వద్ద నిర్వహిస్తున్న సిబ్బంది సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు.అనంతరం మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ మరియు నాయకులు మిగిలిన సమ్మె జరుగుతున్న సిబిరాల వద్దకు వెళ్ళి డైలీవెజ్ వర్కర్స్ కు సంఘీభావం తెలిపారు.వర్కర్స్ మాట్లాడుతూ.సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేల నుంచి మొదలుపెట్టి గిరిజన శాఖ మంత్రి,రెవెన్యూ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి వరకు వెళ్లిన చూద్దాం అని అంటున్నారు తప్ప పట్టించుకోవడం లేదని.ఇటీవలే ఐటిడిఏ పివో ని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరగా వెంటనే సమ్మెను విరమించకపోతే మీకు పోటీగా వేరే కార్మికులను పెట్టీ పనులు చేయిస్తామని అన్నారని.ఈ ప్రభుత్వం వచ్చాక ఆరు నెలలు దాటినా జీతాలు సరిగ్గా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని.ఎక్కడి దాకైన పోరాటం చేస్తామని అన్నారు.మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ.సమస్యలు ఎవరైనా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని మరియు ప్రభుత్వ అధికారులను కోరడం సహజమని.సమస్యలను పరిష్కరిస్తామని సున్నితంగా వ్యవహరించాల్సిన వారు ఇలా మీరు సమ్మె విరమించకపోతే మీ స్థానంలో వేరే వారిని పెట్టీ పనులు చేయిస్తామని అనడం సరైన పద్ధతి కాదు అని.కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డెక్కని వారంటూ లేరని.అటు రైతుల నుంచి మొదలు పెడితే ఇటు విద్యార్థులు అంటూ అన్ని వర్గాల వారు రోడ్డెక్కారని.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టాలనే ఆలోచనలు మానుకొని రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిపాలన చెయ్యాలని.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని.వెంటనే ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలివేజ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డా రమేష్,దారా యుగంధర్,రావుల శ్రీను,జలగం వాసు,సోడెం గంగరాజు,రెడ్డిమల్ల నాగయ్య,మొగిలి కృష్ణ,వెంపటి భరత్,మల్లేష్,కాక శంకర్ ప్రసాద్,నరేంద్ర,రంగ,వెంకటేశ్వరరావు,బీమా రాజు,సూరి చలపతిరావు,మాజీ ఎంపీటీసీ కోర్స శ్రీను,మాజీ సర్పంచ్ కోర్స వెంకటేశ్వర రావు,పూనెం గోపాలరావు,మొడియం సమ్మె,వాడపల్లి ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.



## నిరుద్యోగులకు కడుపు కొడుతున్న ఆర్టీసీలో ఏజెన్సీ సంస్థ

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (సెప్టెంబర్ 16) :

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కొత్త ఉద్యోగాల ప్రకటనలకు గత ఏడాది నుంచి నిరుద్యోగులను ఊరిస్తువచ్చింది. అయితే ఇటీవల ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో డ్రైవర్ల నియామకాన్ని చేపట్టిన ఆర్టీసీ.తాజాగా కండక్టర్ల పోస్టులను కూడా అదే విధానంలో నియమించుకునేందుకు కసరత్తు చేసింది,ఇందుకు సంబంధించి తాజాగా మార్గదర్శకాలను సైతం ఖరారు చేసింది. ఈ పోస్టులకు రాష్ట్రంలోని నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించనుంది. 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు వయసుతోపాటు పదో తరగతి లేదా తత్సమాన విద్యార్హత ఉన్న కలిగిన వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.అని ఆర్టీసీ సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు,ఇందుకుగాను గత కొన్ని రోజుల క్రితం కండక్టర్ పోస్టులను ఏజెంట్స్ కి ఇవ్వడం వలన డబ్బులు,పలుకుబడి,రాజకీయ పైరోలు చేసిన వారికి ఉద్యోగం ఇస్తున్నారు, గత 12 సంవత్సరాల నుండి నిరుద్యోగులుగా ఉద్యోగాలు రాక పెద్ద పెద్ద చదువులు చదివి వివిధ రకాల పనులు చేస్తున్నారు కాగా ఈ కండక్టర్ పోస్టులలో నిరుద్యోగులకు రాత పరీక్షలు నిర్వహించి ఉత్తర్నులై అర్హులైన నిరుద్యోగులకు యుద్ధ ప్రాతిపదికన ఉద్యోగం ఇవ్వాలని వరంగల్ ఎంపీ కంటెస్టెంట్ బొచ్చు రాజు స్వేరో స్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి కండక్టర్ పోస్టుల్లో ఏజెన్సీ కి కాంట్రాక్టు ఇవ్వద్దని వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కండక్టర్ పోస్టులను ఔట్సోర్సింగ్ విధానంలో భర్తీ లో రిజర్వేషన్ పరంగా ఉద్యోగాలు ఇవ్వాలని అలాగే స్త్రీలు పురుషులు ఎంతమందిని నియమిస్తారనేది తెలియజేయాలని,డిమాండ్ చేశారు ఆర్టీసీ యాజమాన్యం కొద్ది నెలల క్రితమే నోటిఫికేషన్ను జారీ చేసిన వరంగల్, కరీంనగర్, ఖమ్మం రీజియన్లలో అన్ని డిపోల్లో ఔట్సోర్సింగ్ విధానంలో కండక్టర్, డ్రైవర్ల పోస్టుల భర్తీ కోసం చర్యలు చేపట్టింది. ఎంపికైన వారికి రూ.18,000 జీతం ఉంటుందని ఇప్పటికే అధికారులు తెలిపారు. అయితే దీనిని స్వేరోస్ నెట్వర్క్ తీవ్రంగా వ్యతిరేస్తుంది, వినతి పత్రం ఇచ్చిన వారిలో కొడపాక సనత్, మంద మనోజ్, సీపతి తిరుపతి, రాజా వేణు తదితరులు పాల్గొన్నారు

## కెనాన్ జిరాక్స్ బుక్ సెంటర్ షాప్...

కీర్తి షాపింగ్ మాల్ ఆపోజిట్ అయిజలో, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 ( ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలోని షాపింగ్ మాల్ ఆపోజిట్ కెనాన్ జిరాక్స్ ఇంటర్నెట్ బుక్స్ కలర్ జిరాక్స్,పైరల్ బైండింగ్, మరియు పెన్నులు ఇతర వస్తువులు దొరుకుతా యని షాప్ యాజమాని కె. శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి

( ప్రజా గొంతుక న్యూస్ )

ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఓటేసి గెలిపిస్తే నర్సంపేట చరిత్రలో నిలబడ్డ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి చారిత్రక ఆనవాళు ....తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తను చేసిన ఉద్యమాలు, పోరాటాలు...ఒక చరిత్ర, నియోజకవర్గ అభివృద్ధి కోసం తను పడిన తపన మరో చరిత్ర...

పెద్దన్న నాయకత్వం వర్ధిల్లాలి..?

చెన్నారావుపేట.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం17 సెప్టెంబర్ 2025

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాగొంతుక,చౌడాపూర్:చౌడాపూర్ మండల పరిధిలో ని వివిధ పాఠశాలలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయినా వారికీ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు అందించడం జరిగింది.



ఈ సందర్బంగా ఎమ్మెల్యే రామ్మోహన్ మాట్లాడుతూ మండలంలోని 17 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు.విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిదే ముఖ్య వృత్తి ఉపాధ్యాయ వృత్తి.సమాజానికి మంచి పౌరులను అందించే మొదటి గురువులు ఉపాధ్యాయులు.ఇలాగే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల విద్యా అధికారి రాంచందర్,కులకచర్ల విద్యా అధికారి అబీబ్,ఎంపిడిఓ సోమలింగం,కులకచర్ల,చౌడాపూర్ మండలాల ఎస్ ఐ రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,చౌడాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజీ రెడ్డి,నాయకులు నర్సింహా రెడ్డి,వెంకటయ్య, నర్సింహా నాయక్,చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేకర్,ఉత్తమ ఉపాధ్యాయులు,చౌడాపూర్ మండల ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి 6వ యోగ పోటీలలో కామారెడ్డి. కేజీవీబీ. విద్యార్థుల విజయ భేరి. కామారెడ్డి జిల్లా. ఆశీష్ సంఘ్వాన్. అభినందనలు

ప్రజా గొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్

ఇటీవల నిర్మల్‌లో పట్టణములో జరిగిన 6వ రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్‌షిప్ పోటీలలో కామారెడ్డి జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థినీ విద్యార్థినిలు (కేజీబీవీ విద్యార్థులు )పలు విభాగాలలో 12 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, 4 బ్రాంజ్ మెడల్స్ ను మొత్తము 19 మెడల్స్ పథకాలు సాధించి రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ ట్రోఫీని మొదటిసారిగా కామారెడ్డి జిల్లాకు సాధించి నేషనల్ లెవెల్ కాంపిటీషన్స్ కి ఎన్నికైన సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా విజేతలను సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు మరియు నేషనల్ స్థాయి కాంపిటీషన్స్ లో కూడా ఇదేవిధంగా పట్టుదలతో శ్రమించి పథకాలు సాధించాలని ఆకాంక్షించినారు... వివరాలుసబ్ జూనియర్ విభాగంలో – జోష్ణ%–%సునీత రిథమిక్ పెయిర్‌లో గోల్డ్ మెడల్ – బి.నికిత ఆర్టిస్టిక్ సింగిల్ సబ్ జూనియర్ గర్ల్స్‌లో సిల్వర్ మెడల్– కవిత లెగ్ బ్యాలెన్సింగ్‌లో సిల్వర్ మెడల్ – సిందుజా హ్యాండ్ బ్యాలెన్సింగ్‌లో గోల్డ్ మెడల్ – విగ్నేశ్వరి సుపైన్ ఇండివిద్యువల్‌లో గోల్డ్ మెడల్ – సిరిశా%–%వైష్ణవి ఆర్టిస్టిక్ పెయిర్‌లో సిల్వర్ మెడల్ – అంజలి ట్రెడిషనల్ విభాగంలో ఐదవ స్థానం – విఘ్నేష్ సబ్ జూనియర్ బాయ్స్ సుపైన్‌లో 1బ్రాంజ్ జూనియర్ విభాగంలో విజయాలు – సహస్ర%–%సరస్వతి రిథమిక్ పెయిర్‌లో ప్రథమ స్థానం – సహస్ర ట్విస్టింగ్ బాడీలో గోల్డ్, లెగ్ బ్యాలెన్సింగ్‌లో గోల్డ్, – సరస్వతి బ్యాక్ బెండింగ్‌లో గోల్డ్, ఆర్టిస్టిక్ సింగిల్‌లో బ్రాంజ్ – స్రవంతి%–%శైలిశ్రీ ఆర్టిస్టిక్ పెయిర్‌లో గోల్డ్ – శ్రావంతి హ్యాండ్ బ్యాలెన్సింగ్‌లో గోల్డ్ – కృప సుపైన్ ఇండివిద్యువల్ విభాగంలో గోల్డ్ . హరిణి ట్విస్టింగ్ బాడీ విభాగంలో బ్రాంజ్ మెడల్. .



నవదీప్ కు జూనియర్ బాలుర విభాగంలో బ్యాక్ బెండింగ్ లో 1గోల్డ్, హ్యాండ్ బ్యాలెన్స్ లో 1గోల్డ్, ఆర్టిస్టిక్ సింగల్ లో 1బ్రాంజ్, అన్ని కలిపి 12గోల్డ్ 3సిల్వర్ 4బ్రాంజ్ మొత్తము 19 మెడల్స్ సాధించినారు. ఈ కార్యక్రమంలో %ఈూా% రంగా వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అధ్యక్షులు యోగ రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘుకుమార్,%+జజూా% సుకన్య , కోచ్ లు గోమతి, లలిత,భరత్ విద్యార్థులు పాల్గొన్నారు.



# వడ్డెరల సమస్యల పరిష్కారమే ధ్యేయం వారి హక్కుల కోసం కృషి చేస్తా

– ఎత్తరి మారయ్య కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16 ( ప్రజా గొంతుక )

తెలంగాణ రాష్ట్రంలోని వడ్డెరల జీవితాలు ఆగమ్యగోచరంగా ఉన్నాయని వడ్డెరల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం వడ్డెర్ల హక్కుల కోసం కృషి చేస్తామని భారతీయ వడ్డెర సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య తెలిపారు.మంగళవారం కుత్బుల్లాపూర్ లోని హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ వడ్డెర్ల సమస్యలపై పత్రికా సమావేశం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ.. వడ్డెర బంధువులతో కలిసి వడ్డెర్ల హక్కుల కోసం తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించామని తెలిపారు. అతి త్వరలో తేదీలు ప్రకటిస్తామన్నారు. వడ్డెరల హక్కుల కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమవుతామని, హక్కులు సాధించడానికి పోరాటం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షులు కొమ్మరాజుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బిడ్డకు పోషణతో పాటు విద్య అవసరం

–పోషన్ బీ–పడాయి బీ శిక్షణ కార్యక్రమంలో సీడీపీఓ నిర్మలనల్లగొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:16 పుట్టిన ప్రతి బిడ్డను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఇచ్చేందుకు పోషణతో పాటు వారికి విద్య కూడా చాలా అవసరమని నల్గొండ సిడిపిఓ తూముల నిర్మల అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ – పడాయి బీ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మంగళవారం టీఎన్జీఎస్ భవన్లో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్య, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకవస్తుందన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మంచి పౌష్టికాహారం అందించడంతోపాటు చదువుపై కూడా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. 0–6 సంవత్స రాలలోపు పిల్లల్లో జరిగే అభివృద్ధి క్షేత్రాల గురించి ప్రేరణ. ఈసీసీఈ, పోషణ, వయసుకు తగ్గిన బరువు, ఎత్తులపై అవగాహన కల్పించారు. నాణ్యమైన బాల్య అభివృద్ధి సంరక్షణ, విద్య, మెదడు పెరుగుదల వంటి ముఖ్యమైన అంశాలపై ప్రొజెక్టర్ సహాయంతో పిపిటి వీడియోలు ప్రజెంటేషన్ ద్వార సులభంగా అర్థమయ్యేలా, ప్రాక్టికల్ ఆక్టివిటీలతో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, మంజుల, శ్రీలత, పద్మ, సరస్వతి, ప్రణీత, వినోదకుమారి, స్వరూప అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా..ఉత్సాహంగా..ప్రారంభమైన చెన్నారావుపేట నెక్కొండ జోనల్ 69వ ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 16 సెప్టెంబర్ 2025.శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి: డిఇఓ రంగయ్య నాయుడు

చెన్నరావుపేట మండలంలోని , సిద్ధార్థ హై స్కూల్ ఆవరణలో 69వ ఎస్‌జిఎఫ్‌ఐ చెన్నారావుపేట మరియు నెక్కొండ జోనల్ క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ రంగయ్య నాయుడు హాజరై, విద్యార్థులకు క్రీడల ద్వారా క్రమశిక్షణ, పోటీ తత్వం, సహన శక్తి వంటి విలువలు పెంపొందు తాయని క్రీడాకారులను ఉత్తేజపరిచేలా సందేశం ఇచ్చారు.తాను స్వయంగా స్విమ్మర్ నని, విద్యార్థి దశలో క్రీడలపై ఆసక్తితో ఉన్నందునే అవి శారీరక మానసిక వికాసం పెంపొందించడానికి దోహదపడ్డాయి అని స్వీయ అనుభవాలను విద్యార్థులకు వివరించారు.నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వంతో క్రీడల్లో పాల్గొని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. జోనల్ కార్యదర్శి వీరగోని స్వప్న ఆధ్వర్యంలో అండర్–17 ,అండర్ 14 ఖోఖో,వాలీబాల్, కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రీడోత్సవాల నిర్వహణకు, మెమెంటోలకు మరియు క్రీడాకారుల దుస్తులకు తొగరు చెన్నారెడ్డి 50వేల రూపాయలు అందించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి 600 మంది క్రీడాకారులకు భోజనాలు, స్టేజి అలంకరణ మరియు ఇతర వసతులు కల్పించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా విద్యాశాఖ ఏ ఎం ఓ సుజన్ తేజ, జిల్లా పరిక్షల బోర్డు కార్యదర్శి గారె కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా ఎస్జిఎఫ్ఐ సెక్రెటరీ సారంగపాణి, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, జోనల్ సెక్రెటరీ వీరగోని స్వప్న, నెక్కొండ ఎంఈఓ రవికుమార్, ఎస్ రమేష్, పాపయ్యపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రావు , వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి,రమేష్, సతీష్ ,మంజుల, సుజాత, కమలమ్మ, నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో చెన్నారావుపేట మరియు నెక్కొండలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు క్రీడల నిర్వహణ జరగనుంది. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఈ క్రీడోత్సవాలను వీక్షించి క్రీడాకారులను అభినందించారు.






# తిరుమలగిరి (సాగర్) పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ....శరత్ చంద్ర పవర్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:16 నల్గొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ లో భాగంగా సందర్శించి స్టేషన్ రికార్డు పరిశీలించి స్టేషన్ కి వచ్చే పిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని మరియు దొంగతనలా నివారణకు గస్తి పెంచాలి అని సూచనలు చేసారు. రిసెప్షన్ విభాగం లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఉమెన్ కానిస్టేబుల్ ఇంద్రజ ని ప్రత్యేకం గా అభినంధించి రివార్డ్ అందజేశారు. అదేవిధంగా హెడ్ కానిస్టేబుల్ అలీ అహ్మద్, కానిస్టేబుల్స్ అనిల్, రవి కుమార్, సాయి కుమార్, హేమంత్ కుమార్, నాగరాజు లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై వీరశేఖర్, సీఐ శ్రీను నాయక్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.







# ప్రజాపాలనదినోత్సవాన్ని జయప్రదం చేయండి

పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్. ప్రజా గొంతుక ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా.

తెలంగాణప్రజాపాలనదినోత్సవంసందర్భంగాసెప్టెంబర్17.2025బుధవారంన చాగాపురం గ్రామపంచాయతీకార్యాలయంనందుఉదయం9.00గంటలకుజాతీయపతాకఆవిష్కరణకార్యక్రమం జరుగును.ఇట్టి కార్యక్రమానికిగ్రామ ప్రజలుఅధికసంఖ్యలోపాల్గొనికార్యక్రమాన్నిజయప్రదంచేయవలసిందిగాపంచాయతీకార్యదర్శి రవిగౌడ్,గ్రామప్రజలకుతెలియజేశారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.

ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 16//



అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన హత్నూర పోలీసుస్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. హత్నూర మండలం చిక్ మద్దూర్ గ్రామంలో త్రాగిన మత్తులో దుబ్బ చెరువు లో పడి కుమ్మరి కృష్ణ (45) అనుమానాస్పదంగా మృతి చెందాడని పోలీసుస్టేషన్ లో మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హత్నూర ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## వైద్య సౌకర్యాల కోసం తహతహలాడుతున్న ఓదెల మండల ప్రజలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా విస్తరించాలని కోరుతున్నారు. ప్రస్తుతం మండలంలో సరైన వైద్య సదుపాయాలు లేక పేద, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు ఎదురయ్యే ప్రమాదాలు, పాము కాట్లు, ప్రసూతి అత్యవసరాలు, గుండెపోటు వంటి అనుకోని పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందక, దూర ప్రాంతాలకు తరలించేవరకు ప్రాణాలపై ముప్పు నెలకొంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఉన్న 24 గంటల ఆసుపత్రి కేవలం ఒక స్టాఫ్ నర్స్ ఆధ్వర్యంలో మాత్రమే నడుస్తున్నందున, దీని ద్వారా కలిగే ప్రయోజనం చాలా పరిమితం అవుతోంది. చిన్న చిన్న అత్యవసరాలకే సమీప పట్టణాలకు తరలించక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు. దానికి బదులుగా 30 పడకల ఆసుపత్రి ఏర్పాటవుతే వైద్య నిపుణుల బృందం అందుబాటులోకి వస్తుంది. ఎక్స్‌రే, స్కానింగ్, గర్భిణీ స్త్రీల ప్రసూతి సేవలు, పిల్లల వైద్య విభాగం, అత్యవసర చికిత్సా విభాగం, శస్త్రచికిత్సా సదుపాయాలు లభిస్తాయి. దీంతో మండల ప్రజలు తగిన వైద్య సేవలను స్థానికంగానే పొందే వీలుంటుందని ఓదెల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు కలవేని శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల ఓదెల కంటే తక్కువ జనాభా ఉన్న మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట గ్రామంలోనే ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం స్థానికులకు ఆశలు కలిగించింది. అదే విధంగా ఓదెలలో కూడా 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు పూర్తిగా సాధ్యమని భావిస్తున్నారు. అందువల్ల ఎమ్మెల్యే విజయరామనరావు చొరవ తీసుకుని ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఆసుపత్రి విస్తరణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

## రాయదుర్గంలో పాస్ పోర్ట్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 16 (ప్రజాగొంతుక) :





కొత్తగా మరో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కేంద్రం చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. మంగళవారం రాయదుర్గ్ పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలతో కలిసి ప్రారంభించారు. నగరం నలువైపులా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రోజురోజుకీ పెరుగుతున్న జనాభాకు మరింత మెరుగైన సేవలు అందాలంటే మరో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అవసరమని ఆయన వివరించారు. ఏటా దేశవ్యాప్తంగా సగటున కొత్త పాస్‌పోర్ట్ కోసం కోటి మందికి పైగా దరఖాస్తు చేసుకుంటున్నారని, ఇందులో తెలంగాణ వాటా సుమారు 11 లక్షల వరకు ఉంటుందన్నారు. గతంలో పాస్‌పోర్ట్ కోసం నెలల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను కేవలం మూడు రోజుల్లోనే పూర్తి చేస్తూ తెలంగాణ పోలీసులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సాంకేతికతను ఉపయోగించుకొని పౌర సేవలను సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కొత్త పాస్ పోర్ట్ సేవా కేంద్రం నగర ప్రజలకు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే జె శ్రీనివాస జాయింట్ సెక్రటరీ సిపిఓ,రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ స్నేహజ ఐ ఎఫ్ ఎస్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సికింద్రాబాద్ ఆర్పీవో స్నేహజ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో రెండు భవనాలను సీజ్ చేసినటౌన్‌ప్లానింగ్అధికారులు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 16 (ప్రజాగొంతుక) :




అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన రెండు అక్రమ నిర్మాణాలను శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బీ, సీ బ్లాక్ లలో కొనసాగుతున్న సదరు అక్రమ నిర్మాణాలను డీసీ ప్రశాంతి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టి టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరించాలన్నారు.

## పాపిరెడ్డి నగర్ లో వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 16 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక వాసులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు అడ్డుగా ఉన్న అరువులను, ర్యాంపులను తొలగించి రోడ్డు వెడల్పు కోసం స్థానిక వాసులు అధికారులకు, కాంట్రాక్టర్లకు సహకరించాలని సూచించారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణ అవగాహనా

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 16 (ప్రజాగొంతుక) :



అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలనందు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సుభాష్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య %+%. కిషోర్ కుమార్ (సెంటర్ ఫర్ ఎర్త్, ఎట్ మాస్ ఫియర్ సైన్సెస్ మరియు ఓషియన్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాల నుండి భూమిని కాపాడేది ఓజోన్ పొర. భూమిపై సకల జీవరాసులకు ప్రాణలను కాపాడుతున్నది కూడా ఓజోన్ పొరే. ఓజోన్ పొర అంటార్కిటికా ప్రాంతంలో దెబ్బతినడాన్ని 1975 సంవత్సరములోనే శాస్త్రజ్ఞులు గుర్తించారన్నారు. మనం నిత్యం వాడే వస్తువులలో పర్యావరణ హిత వస్తువులనే కొనుగోలు చేయాలి. %ూా. జ% ల వాడకాన్ని తగ్గించాలి. అలాగే %ు.జ.ఫీ.జ.ూా, జ. ఫీ. జ. ూ% కు బదులు హైడ్రో కార్బనుతో తయురైనవే వాడాలి. సేంద్రియ ఎరువులనే ఉపయోగించాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించి జనపనార లేదా పత్తితో తయారుచేసే సంచులను వాడాలి. %=== (=వుబవ్రవ, =వషఎష్రీవ, =వ బంవ%)ను అమలుచేయాలి. ఈ విధమైన కార్యక్రమాలు చేపట్టి ఓజోనును రక్షించినచో అది మనలను రక్షిస్తుంది. ఇది మన అందరి సామాజిక బాధ్యత. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం చిత్తశుద్ధితో కృషి చేసినప్పుడే ఈవిధమైన కార్యక్రమాలు విజయవంతం అవుతాయి" అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరిచేతా ఓజోన్ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమతి పద్మజ, శ్రీ వీరేశం, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, అమ్మయ్య చౌదరి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ హత్య కేసులో నిందితులు అరెస్ట్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 16 ప్రజా గొంతుక న్యూస్




జగిత్యాల జిల్లా రూరల్ మండలం గుల్లపేట గ్రామ సమీపంలో.జగిత్యాలకు చెందిన నహీముద్దీన్ అనే ఆటో డ్రైవర్ను హత్య కేసులో పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు..బీహర్ చెందిన దర్శన్ సాహ్ని, సునీల్ సాహ్ని అనే కూలీలు మూడు వందలకు ఆటో అద్దెకు మాట్లాడుకుని రాత్రి 12:30 నిమిషాలకు జగిత్యాల నుండి పోయిన తర్వాత అద్దె విషయంలో గొడవ రావటంతో గుడ్డతో మెడకు ఉరి వేసి ఆ తర్వాత బండతో కొట్టి హత్య చేసినట్లు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ తెలిపారు.. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు..

## అమిర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,కంబాక్స్ లు పంపిణీ కార్యక్రమం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:సెప్టెంబర్:16 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం, హాలియా పట్టణంలోని యస్ సి కాలని లోని ఎంపీపీస్ ప్రభుత్వ పాఠశాలలో అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ కంబాక్స్ పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా మండల పరిషత్ విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, హాలియా పట్టణ మున్సిపల్ కమీషనర్ మందడి రామదుర్గారెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలురకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అని అన్నారు అదేవిధంగా ?అమీర్అలీ ఫౌండేషన్ టీమ్ సభ్యులందరికి అభినందనలు తెలిపారు. గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదం తో అమీర్అలి ఫౌండేషన్ సభ్యుల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యులు జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రాములు, మజహర్, మొయినోద్దిన్, గడ్డం రమణయ్య ఖాజ, మైనోద్దిన్, నక్కల లింగారెడ్డి మన సాక్షి గొంతుక రిపోర్టర్ నాగార్జున సాగర్ నియోజకవర్గం జాని, అన్నేపాక శ్రీనివాస్,అన్వరొద్దిన్, అమీర్అలి, నకిరేకంటి సైదులు, యూసుఫ్, ఇమ్రాన్, తదితరులుపాల్గొన్నారు.






## ఎల్లారెడ్డి నియోజకవర్గం లో మోతె-గుర్జాల్ (ఆర్ %డ%బి) రోడ్డు వర్షాల కారణంగా దెబ్బతిన్న. రోడ్డు కు తాత్కాలిక రోడ్డు నిర్మాణం. కలెక్టర్. పరశీలన

ప్రజాగొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్

యెల్లారెడ్డి నియోజకవర్గంలోని మోతే%-%గుర్జాల్ (ఆర్అండ్‌బీ) రహదారిలో వ%శీ%డ్రికల్ గ్రామం వద్ద ఉన్న లోలెవెల్ కాజ్‌వే ఇటీవలి వర్షాల కారణంగా దెబ్బతింది. తాత్కాలికంగా రహదారి మీద గ్రావెల్ వేసి రూ.60 వేల వ్యయంతో పునరుద్ధరించడంతో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘటనాస్థలాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్‌కి ఆదేశాలు జారీ చేశారు. శాశ్వత పునరుద్ధరణ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగా సైడ్‌వాల్ నిర్మాణం, అదనపు పైపులు ఏర్పాటు%బ% చేయనున్నట్లు %ూ%. మోహన్ %జుజు% తెలిపారు. దీనికి రూ.6 లక్షల అంచనా వ్యయం ఉండనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## డాక్టర్‌రాంప్రసాద్‌కుటుంబసభ్యులను పరామర్శించిన గ్రామీణ వైద్యులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రముఖ వైద్యులు సికిలమెట్ల రాంప్రసాద్ మృతి చెందడం చౌటుప్పల్ ప్రాంత ప్రజలకు తీరని లోటని చౌటుప్పల్ మండల విజయ ధన్వంతరీ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ అన్నారు.ఈ ప్రాంత ప్రజలకు అలుపెరుగని వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. మంగళవారం రోజు డాక్టర్ రాంప్రసాద్ కుటుంబ సభ్యులను గ్రామీణ వైద్యులు కలిసి వారు చేసిన సేవలను గుర్తు చేశారు.డాక్టర్ రాంప్రసాద్ ఫొటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు నలపరాజు లింగయ్య,గంగాపురం సత్యనారాయణ,నిమ్మల యాదగిరి,కొంగరి ప్రసాద్ సాతిరి శ్రీధర్,మైలారం రాజు,పులనగారి రంగయ్య, లింగోటం నర్సింహా,మైలారం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం17 సెప్టెంబర్ 2025



# రైతువేదిక వద్ద జాగారం చేసిన రైతులు

ప్రజా గొంతుక  పర్వతగిరి యూరియో రామచంద్రాలి అన్న అన్నదాతల ఆర్తనాదాలు వరంగల్ జిల్లాపర్వతగిరిలోమారుమోగుతున్నాయి.పర్వతగిరి మండలం రైతు వేదిక కల్లెడ సొసైటీ వద్ద నిన్న రాత్రి నుండే రైతులు బారులు తీరారు.ఒక్క బస్తా యూరియా కోసం రైతులు పడుతున్న పాట్లు చూస్తే కంటనీరు పెట్టని వారుండరు అంటే అతిశయోక్తి కాదనడానికి పర్వతగిరిలోని రైతు వేదిక..పీఏసీఎస్ సొసైటీ వద్ద కనిపిస్తున్న హృదయ విదారక దృశ్యాలే అందుకు సజీవ సాక్ష్యాలు. పంటను కాపాడుకోవాలంటే తిండీ..నిద్రా జాన్తానై యూరియా కావాల్సిందే.. అంటూ రైతులు జాగారాలుంటున్న దుస్థితి వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇప్పుడు విరివిగా కనిపిస్తున్న దృశ్యం దేశానికే అన్నం పెట్టే రైతులు..యూరియా కోసం పస్తులుండి..రైతువేదికల వద్ద జాగారాలు చేస్తున్నారు. పెళ్లాం పిల్లలతో వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకోవాల్సిన రైతన్న..అన్ని పనులూ మాని ఒక్క బస్తా యూరియా కోసం సకుటుంబ సమేతంగా రైతు వేదికల వద్ద క్యూ లైన్లు కడుతున్నారు. ఇంత చేసినా యూరియా దొరకకపోవడంతో కొందరు నిరాశగా వెనుదిరిగితే. తమ గోడును వినే వారే లేకపోవడంతో యువ రైతులు రైతు వేదికల వద్ద తాళం వేసిన షట్టర్లను బాధతో బాధడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయత పరిస్థితి. ఇంత జరుగుతున్నా వ్యవసాయ శాఖ అధికారులు కానీ..స్థానిక ప్రజాప్రతినిధులు కానీ అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# జర్నలిస్టుల సేవలు సమాజానికి వెలకట్టలేనివి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన అక్షరం పత్రిక రిపోర్టర్ పణి సుదర్శన్ ముదిరాజ్ ను గూడెం గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్, పిట్టల ఎల్లయ్యపల్లి మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ముదిరాజ్ ముద్దుబిడ్డ ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గర్వకారణమని, అభినందనలు తెలిపారు. పిట్టల రవికుమార్ సరిత మాట్లాడుతూ, పణి సుదర్శన్ ముదిరాజ్ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే కర్తవ్యంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరివేస్తూ సమాజంలో జర్నలిస్టుల వృత్తి వెలకట్టలేనిదని అన్నారు. మరిన్ని పదవులు అధిరోహించి ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్ల రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు రెండు రోజులు బంద్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఫ్లెక్సీ అసోసియేషన్ ఓనర్స్ సమావేశమై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్సీ ఇండస్ట్రీపై ఫ్లెక్సీ మెటీరియల్,కలర్స్, ముడి సరుకులపై జిఎస్టి విపరీతంగా పెంచడం జరిగింది. మరియు రవాణా ఖర్చులు, విద్యుత్ చార్జీలు కూడా విపరీతంగా పెరగడం, చేత ఫ్లెక్సీ ఇండస్ట్రీపై మోయలేని భారం పడుతుంది. దీనిపై ఆధారపడినటువంటి అనేక మందిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఇబ్బంది కలుగుతుంది. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆదేశానుసారంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్ చౌటుప్పల మున్సిపల్ ఫ్లెక్స్ ప్రింటర్ ఓనర్స్ అందరూ ఏకాభిప్రాయంతో  తేదీ 17 18 సెప్టెంబర్ బుధ గురువారాలలో రెండు రోజులపాటు ఫ్లెక్సీ షాపులు బంద్ ప్రకటిస్తూ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.చౌటుప్పల్ మున్సిపాలిటీ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు సముద్రాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బత్తిని రఘు, గౌరవ సలహాదారులు గోశిక రాజేందర్,  బత్తిని మ మహేష్ మరియు కార్యవర్గ సభ్యులు సుర్వి శంకర్, సూరేపల్లి సుధాకర్ పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు.





# అటవీ భూమి సాగు .. కేసు నమోదు

ప్రజాగొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 16)పాపన్నపేట మండల పరిధి లోని కొడపాక రిజర్వ్ ఫారెస్ట్లో అక్రమంగా భూమిని సాగుచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి భూమిని ఫారెస్ట్ ఆధీనం లోకి తీసుకున్నట్లు మెదక్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఖుత్బుద్దీన్ తెలిపారు. అన్నారం గ్రామానికి చెందిన రాజు అటవీ పరిధి లోని ఒక ఎకరా భూమిని సాగు చేస్తున్నట్లు తెలుసుకుని అక్కడికి వెళ్లి గుడిసెను తొలగించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో రేంజ్ అధికారి వికాస్,బీట్ అధికారి కిష్టయ్య ఉన్నారు

# మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలి జిల్లా కలెక్టర్



ప్రజాగొంతుక.. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్
 మెనూ ప్రకారం ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గాంధారి మండలంలోని గర్గుల్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి  వంటగదిలో మధ్యాహ్నం భోజనం కోసం వండుతున్న ఆహారాన్ని  పరిశీలించారు. అనంతరం ఐదో తరగతి గదిలో  విద్యార్థులతో ముచ్చటించి  వారి విద్యా నైపుణ్యాలను పరిశీలించి నోట్ బుక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ  వర్షాలు ఇంకా కురుస్తున్నందున పాఠశాల పరిసరాలు మరియు వంటగదిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ మెనూ ప్రకారం వండి వేడివేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడేలా  ఇప్పటి నుండే  విద్య నైపుణ్యాలు పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, డీఈవో రాజు, స్థానిక ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# జిల్లాలో ఆర్టీఏ విస్తృత తనిఖీలు




ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లా వ్యాప్తంగా రవాణా శాఖఅధికారులు(ఆర్టీఏ) విస్తృతతనిఖీలు  నిర్వహించిఅనుమతులు,సరైనపత్రాలులేనివాహనాలపై చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మొత్తం 8 స్కూల్,బస్సులు,36ప్రైవేట్,వాహనాలపైకేసులు నమోదు చేశారు.

రెండుబృందాలుగాతనిఖీలు ఇన్స్పెక్టర్స్.జిల్లాలోనిఅలంపూర్,మల్దకల్ మండలాల్లో ప్రత్యేకబృందాలుగాఏర్పడిఅధికారులుతనిఖీలు చేపట్టారు.మొదటిబృందానికిమోటార్,వెహికిల్ఇన్స్పెక్టర్,రాములునేతృత్వం వహించగారెండవబృందానికిఅసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సాయి శృతి ప్రాతినిధ్యంవహించారు. ఈ కార్యక్రమంలో మరో ఆరుగురుఅసిస్టెంట్,మోటార్,వెహికిల్,ఇన్స్పెక్టర్లుకూడాపాల్గొని,వాహనాల పత్రాలు,అనుమతులుపరిశీలించారు.తనిఖీలఅనంతరంఅధికారులుమాట్లాడుతూ, ప్రయాణాలసమయంలో వాహనదారులు సరైన పత్రాలు,అనుమతులు, ఇన్సూరెన్స్,ఫిట్నెస్సర్టిఫికెట్,డ్రైవింగ్ లైసెన్స్ వంటిఅవసరమైనఅన్నిడాక్యుమెంట్లుతమతోకలిగిఉండాలనివారుసూచించారు. ఇవిలేనిపక్షంలోవాహనదారులపై జరిమానాలు, కేసులు తప్పవని వారు హెచ్చరించారు.ప్రత్యేకించివిద్యార్థులను తరలించేస్కూల్,బస్సుల విషయంలో నిర్లక్ష్యం అంగీకారముకాదనిఅధికారులు స్పష్టం చేశారు. పిల్లలప్రాణాలకుముప్పు కలిగే విధంగానిర్లక్ష్యంగా నడుపుతున్నబస్సులపై కఠినచర్యలుతీసుకుంటామని,భవిష్యత్తులోమరింతకఠినంగాతనిఖీలుజరుపుతామనివారుహెచ్చరించారు.ఆర్టీఏ అధికారుల ఈ చర్యలతోవాహనదారులు జాగ్రత్తలు పాటించి, అన్ని రకాల పత్రాలను సమకూర్చుకోవాల్సిన అవసరంమరింతగాఉందనివారుతెలియజేశారు

# రామగిరి హత్య కేసులో నిందితుడు అరెస్ట్...

## - హత్యకు ఉపయోగించిన బైక్, కత్తి స్వాధీనం




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జోన్ రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధి వకీల్పల్లి ప్లాట్స్లో ఆదివారం చోటుచేసుకున్న పూసల రమాదేవి ఏ ప్రశాంతి (38) హత్య కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్ అయినట్లు పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ తెలిపారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ఆధ్వర్యంలో రామగిరి ఎస్ఐలు శ్రీనివాస్, దివ్య ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడిని లద్నపూర్ సమీపంలోని సిపి -2 కమాన్ ఏరియాలో అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించి రిమాండ్ చేసినట్లు వెల్లడించారు.మృతురాలు మంచిర్యాల జిల్లాకు చెందిన రమాదేవి సుమారు 13 ఏళ్ల క్రితం పూసల కృపాకర్ ఏ ప్రభాకర్ (45)తో ప్రేమ వివాహం చేసుకుంది. దంపతులకు ఒక కుమారుడు జాన్సన్, కుమార్తెలు జోషిత (9), జ్యోత్స ఉన్నారు. గత సంవత్సరం నుంచి దాంపత్య కలహాల కారణంగా భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. ఆదివారం రమాదేవి భర్త ఇంటికి చేరుకోవడంతో, ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆవేశంతో కృపాకర్ తన వద్ద ఉన్న కత్తితో తల, మెడ, కడుపుపై విచక్షణారహితంగా పొడిచి భార్యను హత్య చేశాడు.మృతురాలి తల్లి మేడి కమల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడి వద్ద నుండి హీరో హొండా సీడీ 100 ఎస్ఎస్  బైక్, హత్యకు ఉపయోగించిన కత్తి స్వాధీనం చేసుకున్నారు. హత్య కేసులో మిగిలిన అత్తమామల అరెస్టు కూడా త్వరలో చేస్తామని డీసీపీ తెలిపారు.